# నిత్య జీవితంలో ప్రాకృతిక నియమాలు



అకల్ట్ అనాటమీ

వేదిక్ వాస్తు

అస్ట్రాలజీ

హోమియోపతి

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

నిత్య జీవితంలో ప్రాకృతిక నియమాలు

ఎడిటర్ : గురు సీతారాం

పునర్ముద్రణ :
మాఘ పౌర్ణమి,
2. 2. 07

వెల : రూ. 40.00

ప్రతులకు :
పి. సీతారాముడు,
7-7-45/5, సుజాతా హాస్పిటల్ దగ్గర,
నరసయ్య అగ్రహారం,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 08816 - 234615
99853 33039

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం

# నిత్య జీవితంలో ప్రాకృతిక నియమాలు


| | | |
|---|---|---|
| 1. | అకల్ట్ అనాటమీ | 4 |
| 2. | వేదిక్ వాస్తు | 24 |
| 3. | అస్ట్రాలజీ | 42 |
| 4. | హోమియోపతి | 52 |


శ్రీ నిమ్మగడ్డ మల్లికార్జునరావు, స్వరూపారాణి దంపతులు,
ఉనికిలి, కృష్ణాజిల్లా వారి సౌజన్యంతో

# అకల్ట్ అనాటమీ

(12.9.99 మరియు 19.9.99 న ఇచ్చిన ఉపన్యాసములు)

- ఏడు గ్రహాలు ఉంటాయి. ఈ ఏడు గ్రహాల ద్వారా మన శరీరాలు నిర్మించబడతాయి.
- ఈ శరీర నిర్మాణానికి ఆధారము ఆకాశము.
- ఈ ఆకాశము లయస్థితిలో ఉన్నప్పుడు సార్వజ్ఞ బీజం, సర్వసమర్థత, సర్వ వ్యాపకత్వము, అంతా, ఏ రకాలైనటువంటి రూపము మీ జీవితాలకి ఇవ్వాలనుకుంటున్నారో, ఆ రూపము మీరు ఇవ్వగలుగుతారు.
- ఆ రూపములోంచి 3 రకాలైనటువంటి యాక్టివిటీస్ డెవలప్ అవుతాయి.
- క్రియేటివ్ యాక్టివిటీ, సృజనాత్మకమైనటువంటి శక్తి.
- సస్టైనింగ్ యాక్టివిటీ, ఉన్నదిపున్నట్టు ఉంచుకోవటం. పరిపాలనాశక్తి.
- మూడవది వినాశకరం అని కాదది, ట్రాన్స్‌ఫర్మేషన్. ఒక రూపములోంచి ఇంకొక రూపములోకి మార్చివేసేటటువంటి శక్తి.
- ఈ మూడు శక్తులు నిరంతరము మీలో పనిచేస్తూవుంటాయి. ప్రతీ వ్యక్తి లోనూ పని చేస్తూవుంటాయి.

> గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
> గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

**ఆ గురువు ఎక్కడున్నాడు?**

నీలోనే ఉన్నాడు.

సః పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్

ఓం ............ ఓం ............ ఓం ............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
తత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

## 12.9.99 న అకల్ట్ అనాటమీపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

రాబోయే రోజుల్లో ఉండేటటువంటి విద్య, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ లేకపోతే వ్యక్తిగతమైనటువంటి జీవితవిధానం ఎలా ఉంటుంది అనే దానికి అనుగుణ్యంగా మనం మారటానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఈ మారటానికి చేసే ప్రయత్నంలో మొట్టమొదట మనం నేర్చుకుంటున్నది ఏమిటంటే,

* We should live according to natural laws.

-- ప్రాకృతిక నియమాలకి అనుసారంగా జీవించటం.

ఇదీ ఫస్ట్ మనం నేర్చుకునేది.

ప్రస్తుతము ప్రకృతికి ఎంత దూరం మనం వెళ్ళిపోయామో అన్నది దేన్ని బట్టి తెలుస్తోంది అంటే, ఈ తిథులు, వారాలు, నక్షత్రాలు, యోగాలు, కరణాలు పంచాంగంలో ప్రింట్ అవుతూనే ఉన్నాయి. కానీ వాటిని మనం ఎక్కడా కూడా ఉపయోగించుకోవడం లేదు.

షేర్ మార్కెట్ డీటైల్స్ మాత్రం చాలా జాగ్రత్తగా రైజ్ అవుతోందా, ఫాల్ అవుతోందా అని మనం చదువుతాం. దాని ప్రకారము, అది మనకు ఏ విధంగా గైడెన్స్ ఇస్తోందో, ఆ విధంగానే మనం మన జీవితాన్ని ఎన్నుకుంటూ ఉంటాం.

అంతేకాకుండా, మన బాస్ మూడ్స్ చూసుకుంటూ ఉంటాం. బాస్ ఒక పర్టిక్యులర్ మూడ్‌లో మన పని చేయడు అని మనకు తెలుసనుకోండి,

### ఎప్పుడు పని చేయడు?

ఆయనకి నచ్చని బంధువులు ఎవరో వాళ్ళింటికి వచ్చారనుకోండి, మన పని జరగదు. బాస్‌కి ఇష్టమైన బంధువులు ఎవరైనా

వచ్చారనుకోండి, అప్పుడేమవుతుంది మన పని? చాలా సులభంగా జరిగిపోతుంది.

**ఎప్పుడు?**

ఆ బంధువుల్ని పట్టుకుంటే.

అది అండర్‌లైన్ చేసుకోండి. మీకు ఆ పాయింట్ ఉపయోగపడుతుంది.

**అంటే దీన్ని బట్టి మనకు ఏం అర్థమవుతోంది?**

- బాహ్య పరిస్థితులు కచ్చితంగా మన ఆలోచనా విధానం మీద కాని, మనం తీసుకునేటటువంటి నిర్ణయాల మీద కాని ప్రభావం చూపిస్తూ ఉంటాయి.
- అంచేత ఆ బాహ్య పరిస్థితులకు అనుసారంగా జీవించటమన్నా, లేదా, ప్రాకృతిక నియమాలకు అనుసారంగా జీవించటమన్నా, రెండూ ఒకటే.
- కానీ ప్రకృతి మన శరీరం మీద ఏ విధంగా ఫలితం చూపిస్తోంది అనేది అసలు మనం పూర్తిగా మర్చిపోయాం.

అది తెలుసుకోవటానికి మనకు కావలసినటువంటి నాలుగు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి.

① లకల్ట్ అనాటమీ

② వాస్తు

③ ఆస్ట్రాలజీ

④ హోమియోపతి

**వారానికి ఎన్ని రోజులు ఉన్నాయి?**

ఏడు రోజులు ఉన్నాయి.

ఈ ఏడు రోజుల యొక్క ప్రభావము మన శరీరం మీద ఎలా ఉంటుంది అనేది కనుక ఆలోచిస్తే మొట్టమొదట మనం అర్థం చేసుకోవలసింది,

సూర్యుడు యొక్క ఉపయోగం.

- సూర్యుడు జ్యోతిశ్శాస్త్రంలో "ఆత్మ"ని ఇండికేట్ చేస్తాడు.
- -- అంటే ఏది ఉంటే మిగతావి అన్నీ ఉంటాయో, ఏది లేకపోతే మిగతావి ఏవీ ఉండవో,

ఆ పరిస్థితులు ఆదివారం నాడు ఉంటాయి.

ప్రస్తుతం ఆదివారాన్ని మనం ఎలా ఉపయోగించుకుంటున్నాం? .........

- ఎంత తల్లక్రిందులుగా జీవిస్తున్నామో మనం అర్థమైందా?
- అంచేత ఆత్మజ్ఞానానికి సంబంధించిన విషయాలు ఆదివారం నాడు టేకప్ చేయాలి.

**ఆత్మ ఏం చేస్తుంది?**

ఈ సృష్టి అంతటికీ కారణం.

**అంచేత ఆదివారంనాడు ఏ విషయాల గురించి చదవాలి మనం?**

అన్ని విషయాల గురించి. ఏది మీరు

చదివినా ఆ రోజు కరెక్ట్. ఏది అధ్యయనం చేసినా ఆ రోజు కరెక్ట్.

***ఆ రోజు మాత్రం ఏం చేస్తాం?***

ఏదీ అధ్యయనం చెయ్యం.

- ఆ రోజు పని చేసే దినం కాదు, ధ్యానం చేసేటటువంటి రోజు.
- -- ఆత్మ ఎక్కడికీ కదలదు.
- ❋ అంచేత ఆ రోజు సమర్థ సద్గురు స్పర్శ మీకు చాలా ఎక్కువగా లభిస్తుంది.
- -- అందులో ముఖ్యంగా సూర్యుడులో సూర్యుడు యొక్క హోరా ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ లభిస్తుంది.

***అంచేత ఆదివారం యొక్క ఉపయోగములో ఆత్మ దేనికి సంకేతం?***

సంకల్పము - Determination.

సం - కల్పము = బాగుగా ఊహించగల్గటము.

"మంచి ఇల్లు కట్టుకోవాలి!"

- ❋ మంచి ఇల్లు కట్టుకోవాలి అన్నంత వరకూ ఏం జరగదు.
- -- ఉన్న స్థలములో ఇక్కడ, ఇక్కడ, ఇది కట్టుకుంటాను అన్నది సంకల్పము.

"అందరికీ మంచి జరగాలి!" అది సంకల్పం కాదు. "ఫలానావాడికి, ఫలానా మంచి జరగాలి!" అదీ సంకల్పము.

- మన పూజలు, ధ్యానాలు ఇవంతా ఫలితం ఇవ్వకపోవటానికి కారణం ఏమిటంటే, సంకల్పం లేదు.
- -- సంకల్పం చదువుతాం దానికేముంది. కానీ ఆ సంకల్పంలో మనం ఏం చేస్తున్నామో అన్నది మర్చిపోతాం.

గాయత్రీ యజ్ఞాలు చేస్తాం. గాయత్రీ యజ్ఞాలలో మూడు సంకల్పాలు ఉన్నాయి.

- ✧ మొదటిది "వాతావరణ కాలుష్య నివారణార్థం". వాతావరణ కాలుష్య నివారణం యజ్ఞం ద్వారా ఎలా జరుగుతోందో మనకు తెలుసా?
- ✧ రెండవది, "సద్బుద్ధి ప్రవర్ధనార్థం". సద్బుద్ధి యొక్క ప్రవర్ధనం జరగాలి. ఎలా సద్బుద్ధి ప్రవర్ధనం అవుతుంది యజ్ఞం వల్ల? తెలియదు మనకి.
- ✧ ఇంకొకటి, "విశ్వ కళ్యాణార్థం".

***అంచేత మన సంకల్పాలన్నీ ఎలా ఉన్నాయి?***

ఒక అసంభవమైన సంకల్పాలు.

అవి సంకల్పాలే. కానీ ఆ సంకల్పాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలియని సంకల్పాలుగా ప్రస్తుతం ఉన్నాయి. వాటిని సవరించుకోవటం మొట్టమొదట మనం నేర్చుకోవలసినటువంటి విషయం.

ప్రాకృతిక నియమాలలో ఇది మనం చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకోవాలి.

శ్రీ సంకల్పం కరెక్ట్‌గా ఉంటే మిగతావన్నీ జరిగిపోతాయి.

**దాని కొరకు మనం ఏం చేస్తున్నాం?**

❃ ఒక సంకల్పము, ఒక శబ్దము, ఆ శబ్దము యొక్క ఉచ్చారణ నిరంతరం కనుక జరుగుతూ ఉంటే,

-- ఆ శబ్దోచ్చారణ యొక్క ఫలితాలు తప్పని సరిగా లభిస్తాయి.

**దానినే మనం ఏం అంటాం?**

**"జపం" అంటాం.**

❃ అంచేత జపం అనేది కూడా ఫలితాలు పొందటానికి చాలా అద్భుతమైనటు వంటి ఒక మార్గము.

**మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్**
**యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః**

(భ.గీ. 10-25)

నేను మహర్షులలో భృగుమహర్షిని, వాక్కులలో ఏకాక్షరమగు ప్రణవమును (ఓంకారమును), యజ్ఞములలో జపయజ్ఞమును, స్థిర పదార్థములలో హిమాలయ పర్వతమును అయి వున్నాను.

❃ అంచేత ఈ సంకల్పాన్ని మనం కరెక్ట్‌గా చేసుకోలేకపోతే,

-- జపాన్ని కరెక్ట్‌గా చేసుకోండి.

శ్రీ జపం చేసుకోవటం అన్నా, సంకల్పాన్ని ప్రోది చేసుకోవటం అన్నా ఒకటే.

అది నోట్ లాగ అండర్‌లైన్ చేసుకోండి. ఇది గుర్తుంచుకుని, మళ్ళా మీరు చెప్పగలగాలి.

శ్రీ సంకల్పాన్ని ప్రోది చేసుకోవటం అన్నా,

-- లక్ష్యాన్ని నిరంతరము గుర్తు చేసుకోవటం అన్నా ఒకటే.

❃ అంచేత జపము,

-- జపము నుంచి సంకల్పము,

-- సంకల్పం నుంచి లక్ష్యము నిరంతరం గుర్తుంచుకొనుట.

**యోగస్థః కురు కర్మాణి** - లక్ష్యము నిరంతరం గుర్తుంచుకొనుటయే.

**యతీనాం బ్రహ్మ భవతి సారథిః** - లక్ష్యము నిరంతరము గుర్తుంచుకొనుటయే.

**తత్ర స్థితే యత్నః అభ్యాసః** - లక్ష్యము నిరంతరము గుర్తుంచుకొనుటయే.

**తీవ్ర సంవేగానాం ఆసన్నః** - లక్ష్యము నిరంతరము గుర్తుంచుకొనుటయే.

**త్రైగుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున**
**నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగ క్షేమ ఆత్మవాన్**

- లక్ష్యము నిరంతరము గుర్తుంచు కొనుటయే.

**యోగః చిత్త వృత్తి నిరోధః** - లక్ష్యము నిరంతరము గుర్తుంచుకొనుటయే.

అందుకని ఇవి రోజూ చదవమనేది.

అప్పుడు సంకల్పము, మన ఉద్దేశ్యం చాలా స్పష్టంగా ఉంటుంది. ఇది సన్ డేన్ చాలా బాగా పని చేస్తుంది.

సన్ డే తర్వాత మన డే. చంద్రుడు.

* చంద్రుడు మనస్సుకి సంకేతం.

**మనస్సు యొక్క లక్షణం ఏమిటి?**

సంకల్పవికల్పాలు వస్తూవుంటాయి. అది ఏమీ నిర్ణయించుకోదు. నో డెసిషన్! ఆలోచనలు వస్తూవుంటాయి, వెళుతూవుంటాయి. వస్తూవుంటాయి, వెళ్తూవుంటాయి. వస్తూవుంటాయి, వెళ్తూవుంటాయి.

* అందుచేత సోమవారం నో డెసిషన్స్. ఏవిధమైనటువంటి నిర్ణయాలు పెద్దగా తీసుకోము.

మరి ఆ రోజు ఏం చెయ్యాలి?

**మనస్సు యొక్క లక్షణం ఏమిటి?**

జలతత్వము, ఎప్పుడూ క్రింద వైపుకి ఫ్లో అవుతుంది. చంద్రుడు జలతత్వాన్ని కంట్రోల్ చేసేటటువంటి ఉపగ్రహము.

**జలతత్వము యొక్క లక్షణము ఏమిటి?**

ప్రవహింపజేస్తుంది.

**అందుచేత ఏం చెయ్యాలి ఆ రోజు మనము?**

* ఇతరులకి మనం సహాయపడే కార్యక్రమాలను ఆ రోజు చేసుకుంటే, అవి చాలా బాగా జరుగుతాయి.

అందుచేత Helping nature.

* హెల్పింగ్ నేచర్‌తో పాటు జలతత్వానికి ఇంకొక లక్షణం ఉంది.
విత్తనాన్ని మొలకెత్తిస్తుంది,
సంస్కారాలను మొలకెత్తిస్తుంది.

**అందుచేత సోమవారం మీరు ఏం చెయ్యగలగాలి?**

మీ కుటుంబంలో ఉన్న సభ్యులలో కొన్ని మంచి సంస్కారాలుంటాయి. మొండి వాళ్ళు ఉన్నారనుకోండి, వాడు మొండివాడు అని వాడి మొండితనాన్ని విరక్కొట్టటానికి, నాశనం చెయ్యటానికి ప్రయత్నించకుండా ఆ మొండితనాన్ని ప్రోది చేయవచ్చు.

* ఈ మంచి పని కచ్చితంగా చేసి తీరాలి అనే ఆలోచన మొండివాడికి వచ్చిందనుకోండి, ఆ మొండితనమే వాడికి అద్భుతమైన బ్లెస్సింగ్‌గా మారుతుంది.

"వీడు మొండివాడు, వినటం లేదు!"

ఎవరి మాట వినటంలేదు? నీ మాట వినటం లేదు. నువ్వేమంటావ్, వాడి భవిష్యత్తును తీర్చిదిద్దుతానంటావ్.

* వాడు రేపు ఏమౌతాడో నీకు తెలుసా? వాడి భవిష్యత్తును తీర్చిదిద్దగలవని నువ్వు ఎలాగ ధైర్యంగా చెప్పగలుగుతున్నావ్?

మొండితనం అనేటటువంటిది ఒక బంగారంలాంటి లక్షణం. దాన్ని నువ్వు ఎలా ఉపయోగించుకుంటావ్ అని?

✳ బంగారం మట్టితో కలిసిపోయివుంటే, అలా కలిసిపోయి ఉంటుంది.

-- కానీ దాన్ని బయటికి తీసి, సంస్కరించి, దానికి కావలసిన డైరెక్షన్ ఇవ్వటమే సంస్కారాలను ప్రోది చెందించటం అంటే.

అంచేత ఈ మండే నాడు మీరు ఆ విధమైనటువంటి ఆలోచనలు చేయవచ్చు.

✳ మండే నాడు మీరు టేకప్ చేసే పనులలో ఇతరుల్లో ఉన్న మంచి సంస్కారాలను మనం ఎలా ప్రోది చేయాలి అనేది నేర్చుకోవాలి.

✳ అంటే ముందు ఇతరులలో ఉన్న మంచితనాన్ని గుర్తించాలి తప్ప, అది మొండితనం అనుకోకూడదు.

"వాళ్ళు నేను చెప్తూవుంటే వినటం లేదు! వాళ్ళు ఎప్పుడూ ఇలాగే చేస్తారు!"

శ్రీ వాళ్ళు ఎప్పుడూ ఇలాగే చేస్తారని తెలిస్తే మీకు చాలా మంచిది.

చాలా మంచి లక్షణం అది. కానీ ఎప్పుడు మంచి లక్షణంగా మారుతుందది? ఉపయోగించుకోగలిగినప్పుడు. దాన్ని మెల్లి మెల్లిగా మీరు డెవలప్ చేసుకోవాలి.

నెక్స్ట్, మంగళవారం, Tuesday కదా! కుజుడు.

**కుజుడు లక్షణం ఏమిటి?**

కుజుడి పేరుతోనే మనం గాభరా పడతాంకదా! బాగా యుద్ధం చేసుకోవచ్చు ఆ రోజు. ఫైటింగ్.

**కానీ ఆ రోజుకి ఉన్న పేరులో ఏముంది అక్కడ?**

✥ అన్నీ ఆస్పిషియస్ వర్క్స్, మంగళకరమైన పనులన్నీ కూడా ఆ రోజు మనం చేసుకోవచ్చు.

-- అది పేరులోనే ఉంది. కానీ మనలో చాలా మందికి అది తెలీదు.

ఆ రోజు చాలా పనులు చేయం.

**ఎంచేతంటే,**

ఈ ఫైటింగ్ యాస్పెక్ట్ గుర్తొస్తుంది మనకి. ఈ మంగళకరము అనేది ఇంకొక యాస్పెక్ట్.

**మరి కుజుడు మన శరీరంలో దేన్ని కంట్రోల్ చేస్తున్నాడు?**

శిరస్సు.

ఇంకా వృశ్చికరాశికి కూడా అధిపతి.

**ఇదంతా ఎందుకు చెప్తున్నాను నేను?**

శ్రీమహావిష్ణోరాజ్ఞయా అని అంటూ ఫలానా ఈ రోజున అని మీరు సంకల్పంలో చదువుతారు.

✥ అంచేత ఆ రోజున ఏది చేయాలో, ఏది చేయకూడదో మీకు తెలియాలి.

- మిగతావి చేయకూడదు అనేం లేదు.
- ఆ రోజుకు సంబంధించినవి ఇంకా ఎక్కువ ఉపయోగపడతాయి మీకు.

**కుజుడు దేనికి ఉపయోగపడతాడు?**

మామూలు అస్ట్రలాజికల్‌గా మేష రాశి, వృశ్చికరాశి ఈ రెండిటికి అధిపతి. దాన్ని బట్టి చెప్పండి. మేషరాశి అంటే శిరస్సు. సహస్రారం. వృశ్చికరాశి అంటే ప్రైవేట్ పార్ట్స్, అంగాలు. అవంతా. దీన్ని బట్టి చెప్పండి.

**నేను ఎందుకు చెప్పటం లేదు అంటే,**

మీరు ఆ లింకు పట్టుకోగలిగితే, ఆ ఆలోచించే విధానం పట్టుకోగలిగితే, తరవాత పేజీలకి పేజీలు వ్రాసుకోగలుగుతారు.

ఇప్పుడు నేను సూర్యుడు, చంద్రుడు గురించి ఎలా చెప్పానో, అదే రకంగా దీని గురించి చెప్తాం.

కుజుణ్ని భూమి పుత్రుడు అని, అంగారకుడు అని కూడా అంటాం.

ఆ పేర్లలోనే మనవాళ్ళు మొత్తము విషయం చెప్పారు. భూమి పుత్రుడు, అంగారకుడు. ఇంగ్లీషులో Mars.

గురుదేవులు మనకు ఇచ్చినటువంటి సాధనల్లో రాత్రి నిద్రపోయేటప్పుడు చేసుకునే ఒక స్పెషల్ కార్యక్రమం ఉంది. తత్వబోధ. ఆత్మబోధ ప్రొద్దున్న చేసుకుంటాం.

**తత్వబోధలో ముఖ్యంగా మీరు తీసుకోవలసిన నిర్ణయాలు ఏమిటి?**

- ప్రాయశ్చిత్త విధానం. "చేసిన తప్పులు మరి చేయను!" అనే డిటెర్మినేషను.
- అది మనలో మిస్సింగు. ఈ రిపెంటెన్స్ తత్వబోధలో చేసుకుంటాం.
- కాని కుజహోరలో కనుక మీరు ప్రాయశ్చిత్త విధానాన్ని అవలంభిస్తే, అది పూర్తి ఫలితాలు ఇస్తుంది.

'ప్రాయశ్చిత్త విధానము!' ఆ మాటను చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, There is a method for doing repentance.

- ప్రాయశ్చిత్త విధానంలో ముఖ్యంగా ఇది వరకటి తప్పుల్ని సవరించాలి.

గురుదేవులు మనకి ఇచ్చిన చాంద్రాయణ వ్రతంలో ఉన్న స్పెషల్ పాయింట్ ఏమిటంటే, బట్టకు రంగు వేయాలి అంటే ముందు బట్టని ఉతకాలి. మట్టి ఉంటే లాభంలేదు. పాత గుడ్డే కావచ్చు. కానీ అది చాలా నీట్‌గా, క్లీన్‌గా తయారైతే, ఆ క్లీన్‌గా తయారైన బట్టని మీరు ఏ రంగులో ముంచినా, దానికి ఆ రంగు అంటుకుంటుంది.

**ఇప్పుడు మనకి ఈ రంగులు ఎందుకు అంటుకోవటం లేదంటే,**

ఉన్న రంగు మీద పూసుకుంటున్నాం ఈ రంగులు.

ఈ ఆత్మతత్వం గురించి కాని, ఈ ఆత్మజ్ఞానం గురించి కాని మనకి ఆల్రెడీ అవగాహన ఉంది. కానీ, నానా రకాల చెత్తా చెదారం అంతా మన మీద ఉన్నాయి. వాటిని వదలుగొట్టుకునే విధి అంగారకుడు యొక్క హోరాలో, అంగారకుడు యొక్క గ్రహంలో ఉంటుంది.

- అందుకే కుజుడు సర్జరీకి కూడా చాలా ఇంపార్టెంట్.

అందుకే జ్యోతిశ్శాస్త్రంలో ఎక్కడ ఎక్కడ ఈయన కనిపిస్తే, అక్కడక్కడ సర్జరీ అవసరం అవుతుంది అని చెప్తాం, విత్ అదర్స్. వాడొక్కడే కాదు, ప్రక్కన ఇంకొకడు కూడా ఉండాలి.

**అంచేత ఒక సర్జరీ చేశాం, శస్త్రచికిత్స చేశాం అంటే ఏం చేశాం?**

ఏది అక్కర లేదో దాన్ని తీసేశాం.

తీసేశాక దాన్ని మళ్ళా అంటించుకుంటామా? ప్రాయశ్చిత్త విధానం.

- ప్రాయశ్చిత్త విధానం యొక్క అతి క్రూడ్, భౌతికమైన స్వరూపం సర్జరీ.

ఆ అంగములోకాని, ఆ శరీరము యొక్క భాగంలోకాని ఏది జరగకూడదో అది జరిగింది. ఏం చేశాం?

దానికి ప్రాయశ్చిత్తం చేసుకున్నాం, శస్త్రచికిత్స చేసుకున్నాం.

- శాస్త్రచికిత్స యజ్ఞవిద్య.

శస్త్రచికిత్స కాకుండా ప్రాయశ్చిత్త విధానంలో మనం ఏం చేశాం?

- శాస్త్రములు ఎలాగ ప్రాయశ్చిత్తం చేసుకోమన్నాయో, ఆ విధమైనటువంటి ప్రాయశ్చిత్తం చేసుకుంటాం మనం.

కానీ ఈ ప్రాయశ్చిత్త విధానంలో మీకు ఒక గైడింగ్ ప్రిన్సిపుల్ ఉంది.

**చేసిన తప్పు మనం ఎక్కడ చేశాం?**

ప్రకృతిలో చేశాం.

- అంచేత ప్రకృతిలో మనము జీవించి ఉన్నటువంటి సొసైటీలో ఆ తప్పుకు కావలసి సవరణ మీరు చేసేస్తే చాలు.

ఒక బ్యాంక్‌లో డబ్బు తీసుకుని, ప్రపంచంలో ఏ బ్యాంక్‌లో కట్టినా మళ్ళా అది అక్కడికి డైవర్ట్ అయిపోతుంది.

అంచేత ఎవడికి నువ్వు తప్పుచేశావో, నీ ద్వారా ఎవరెవరు మనస్సుల్లో బాధపడ్డారో, వాళ్ళందరికీ కూడా రాత్రి పడుకునే టప్పుడు మనం చేసేటటువంటి ప్రాయశ్చిత్త విధానంలో రీపేమెంట్ చెయ్యాలి.

శ్రీ "నేను ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నాను, ఈ తప్పు మరి చేయను!" అంటే అది రీపేమెంట్ అవదు. ఆ రీపేమెంట్ ఎవరో ఒకరికి మీరు చేయాలి.

మన సంస్కార పద్ధతుల్లో ఈ ప్రాయశ్చిత్త విధానం చాలా ఇంపార్టెంట్. దాన్నే హేమాద్రి సంకల్పము అని చెప్తూ ఉంటాం.

ఇంక ఇవాళ్టికి అక్కడకి ఆపుతాను. ఇంక ఇది మీరు వారం అంతా నెక్స్ట్ సనడే వరకూ స్టడీ చేసుకోండి.

**అంచేత ఏమేం చెప్పుకున్నాం ఇక్కడ?**

✧ సన్డే - సంకల్పము.
  సంకల్పము అంటే జపము.

జపము అంటే లక్ష్యాన్ని మనకు చెప్పే వాక్యాలను మనం రిపీట్ చేసుకోవటం. ఇక్కడ మనం చేస్తోన్నదంతా అదే.

యోగః చిత్తవృత్తి నిరోధః - యోగము అంటే చిత్తవృత్తి యొక్క నిరోధము. తత్రస్థితే యత్నః అభ్యాసః ఆ స్థితిలో ఉండటానికి ప్రాక్టీస చేసుకుంటున్నాం.

అంచేత ఇవంతా కూడా, యజ్ఞానాం జపయజ్ఞోస్మి, ఆ జపయజ్ఞం చేస్తూ మన సంకల్పాన్ని ప్రోదిచేసుకుంటున్నాం.

✧ సోమవారం - మనస్సు. చంద్రుడు.

**ఆ రోజ ఏం చెయ్యాలి ముఖ్యంగా?**

ఇతరులకి మనం హెల్ప్ చేయగలిగే పనులు.

✧ రాక్షసులకైనా, దేవతలకైనా ఒక వ్యక్తి కచ్చితంగా హెల్ప్ చేస్తాడు. శివుడు!

శివుడికి వీళ్ళకే హెల్ప్ చెయ్యాలి, వాళ్ళకే చెయ్యాలి అనేం లేదు. అయనకి ఎవడు పూజ చేస్తే వాడికి హెల్ప్ చేసేస్తాడు.

**అంచేత సోమవారం ఎవరి రోజ అయింది?**

శివుడు యొక్క రోజు అయింది.

అంచేత మీకు ఆ ఫండమెంటల్ బేసిక్ ఒక్కటి తెలుస్తే చాలు.

ॐ ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో, ఆ విద్య యోగవిద్య అంటున్నాంకదా!

✧ మంగళవారము కుజుడు, భూమి పుత్రుడు అని చెప్పుకున్నాం కదా!

-- అంచేత భూమి లోపల ఉన్నటువంటి మెటల్స్ అన్నీ కూడా కుజుడు యొక్క డొమైన్‌లోనే వస్తాయి.

**ఇంకా ఏం చేస్తాడు?**

ప్రాయశ్చిత్త విధానము లేకపోతే సంస్కరింపబడుట. సంస్కరింపబడటం చాలా మంచిదికదా! అంచేత ఆ రోజు మంగళవారం అయింది.

కానీ సంస్కరింపబడేటప్పుడు ఘర్షణ తప్పదుకదా, మరి యుద్ధం తప్పదు.

**ఇంతకీ ఇదంతా ఏ సబ్జెక్ట్ అంటారు మీరు?**

అకల్ట్ అనాటమీ. ఈ సబ్జెక్ట్ యొక్క హెడ్డింగ్ ఏమిటంటే, శరీర నిర్మాణమే, కాని అకల్ట్.

* అతి త్వరలో యూనివర్సిటీ ఎడ్యుకేషన్‌లో చాలా విశేషమైన మార్పు రాబోవుచున్నది.

-- ఇప్పుడు చదువుతోన్న మొత్తం చదువులన్నీ టెన్త్‌క్లాస్‌లోకి వచ్చేస్తాయి. ఇప్పుడు పోస్ట్ గ్రాడ్యుయేషన్ సిలబస్‌లో ఉన్నవన్నీ కూడా టెన్త్ క్లాస్ వరకు వచ్చేస్తాయి.

* ఇంటర్మీడియేట్ నుంచి సీక్రెట్ డాక్ట్రిన్ భగవద్గీత, ఉపనిషత్తులు, వేదాంతాలు, షడ్దర్శనాలు, 24 స్మృతులు, 108 పురాణాలు, రామాయణం, మహాభారతం, భాగవతం, ఎపిక్స్ అంటామే, అవి చదువుకుంటాం మనం.

**ఎందుకు చదువుకుంటాం అంటే,**

అవి మనకి జీవితంలో ఉపయోగపడతాయి కనుక.

**మీరు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే,**

* మనం ఇప్పుడు మొదలెట్టి మెల్లి మెల్లిగా అవగాహన చేసుకొంటున్నవి పనికిరాని చదువులు కాదు, పనికొచ్చే చదువులు ఇవి.

-- ఇవే మీ జీవితాలలో ఉపయోగపడతాయి. మిగతా చదువులు దేనికీ ఉపయోగపడవు.

**ప్రూఫ్ మీకు చాలా సార్లు నేను చెప్తానుకదా,**

నిజంగా మనం దాటలేని పరిస్థితి ఏదైనా వస్తే యోగులు దగ్గరకి పరిగెడతాం. అంత వరకు యోగులు జోలికి వెళ్ళం.

ఈ డాక్టరు దగ్గరకి, ఆ డాక్టరు దగ్గరకి, ఈ ఎమ్మెల్యే దగ్గరకి, ఆ ప్రైమ్ మినిష్టర్ దగ్గరకి, వీడి వల్ల అవుతుందేమో, వాడి వల్ల అవుతుందేమో అని వెళతాం. ఇంక వీళ్ళ వల్ల అవనప్పుడు, యోగులు దగ్గరకి వెళ్తాం.

అంటే వీళ్లందర్నీ మించిన వాళ్ళు యోగులే కదా!

* ఆ విద్యను ఇక్కడ మనం 4 చరణాల్లో నేర్చుకోబోతున్నాం.

పేర్లు వాటికి 4 చరణాలుగా పెట్టుకుంటున్నాం కాని, అన్నీ ఒకదానికి ఒకటి ఇంటర్‌లింకుడే.

ఆ 4 మనం 2, 3 వారాల్లో పూర్తి చేసేసుకోగలిగితే, మెల్లిగా సీక్రెట్‌డాక్ట్రిను, భగవద్గీత, భాగవతం అవీ మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోవటానికి ప్రయత్నం చేద్దాం.

అంచేత లక్ష్యాన్ని మాత్రం మీరు మర్చిపోకండి. కొంచెం తొందర తొందరగా నేర్చుకోండి. అంచేత ఈ వారం చెప్పినవి నెక్స్ట్ వారానికి మీరు రెడీ అయిపోవాలి.

అకల్ట్ అనాటమీలో క్రిందటి వారం మనం సూర్యుడు, చంద్రుడు గురించి, ఏడు గ్రహాల యొక్క ప్రభావం మన జీవితం మీద ఎలా ఉంటుంది అనేది చదువుకున్నాం.

**ఈ అవగాహన ఎందుకు బాగా ఉపయోగపడు తుంది అంటే,**

ఈ ఏడు గ్రహాల్ని మనం ప్రతీ వారం ఉపయోగించుకుంటూనే ఉంటాం. ఇవాళ ఆదివారం, రేపు సోమవారం, తరవాత మంగళవారం, బుధ, గురు, శుక్ర, శని.

ఈ వారాలను ఎప్పుడైతే ఉపయోగించుకోవటం మర్చిపోయామో, ఆ రోజు ఏ వారమో కూడా మనకి తెలియటం లేదు.

- కానీ ఒకసారి మీరు ఈ విద్యకి అలవాటు పడితే, నిద్రలేవగానే ఆ వారం ఏమిటో మీకు తెలిసిపోతుంది.
- ఆ రోజు ఏ గ్రహం పనిచేస్తోందో మీకు తెలిసిపోతుంది.

మామూలుగా శీతాకాలంలో కూడా ఎండ ఎక్కువగా ఉంటే ఎండాకాలంలాగ ఉంది అంటాం. ఎండాకాలంలో కూడా కొన్ని రోజులు చాలా చల్లగా ఉంటాయి. దాన్ని చలికాలం లాగ ఉంది అని చెప్తాం.

- అలాగ ఇవాళ సోమవారంలాగ ఉందే అని మంగళవారం మీరు అనుకునే రోజులు రావచ్చు.
- ఇదేంటి ఇవాళ ఆదివారంలాగ ఉందే అని శనివారం అనిపించవచ్చు మీకు.

అంటే స్కూలుకి సెలవు ఇచ్చినప్పుడు అన్ని వారాలూ ఆదివారాలు లాగానే ఉంటాయి. అలా అన్పించకుండా నిత్య జీవితంలో ఈ గ్రహాల ప్రవర్తన ఎలా ఉంటుంది అన్నది అర్థం చేసుకోవటానికి మనం మొదట గ్రహాలతో మొదలెట్టాం.

**ఎంచేత?**

గ్రహాల యొక్క సముదాయమే మనం.

| | | |
|---|---|---|
| మూలాధారం | - | శనిగ్రహము |
| స్వాధిష్ఠానం | - | చంద్రగ్రహము |
| మణిపూరకం | - | బుధగ్రహము |
| అనాహతచక్రం | - | సూర్యుడు |
| విశుద్ధి | - | శుక్రుడు |
| ఆజ్ఞా | - | గురువు |
| సహస్రారం | - | కుజుడు. |

ఇవి మొత్తం 7 గ్రహాలు, వాటి స్థానాలు.

- ఈ గ్రహాల యొక్క పరిధి నుంచి దాటాలి అంటే, మీరు రాహు కేతువుల యొక్క శరణుజొచ్చాలి.
- సూర్యగ్రహణము నాడు సూర్యుడ్ని, చంద్రగ్రహణము నాడు చంద్రుడ్ని గ్రహించగలం కనుక సూర్య, చంద్ర గ్రహణాల రోజు రాహు, కేతువుల ప్రాముఖ్యత పెరుగుతుంది.

అంచేత సూర్యుడ్ని రాహువు మింగేశాడనో, కేతువు మింగేశాడనో, చంద్రుడ్ని రాహువు మింగేశాడనో, కేతువు మింగేశాడనో కథలు చెప్పుకోవటం ఎందుకంటే, మన శరీరాలలోని ఏడు గ్రహాల పరిధి నుంచి ఇవి మనల్ని దాటిస్తాయి. మన శరీరంలో

- మూలాధారం క్రిందన రాహువు, శిరస్సు పైన కేతువు ఉంటాయి.

అందుకే ఈజిప్షియన్ కల్చర్స్‌లో చాలా చోట్ల శిరస్సు మీద, రాజు కిరీటంలో అక్కడా నాగు పాముని చూపిస్తూ ఉంటారు. అది కేతువు యొక్క ఉపస్థితి.

- జ్యోతిశ్శాస్త్రంలో కేతువుని మోక్షకారకుడు అని చెప్తాం.

**మోక్షకారకుడు అంటే ఏంటన్నమాట?**

ప్రతీ రోజూ మీరు సమర్థ సద్గురు స్పర్శ ధ్యానంలో ఎక్కడికి వెళ్ళాలనుకుంటున్నారో, ఆ స్థితి.

- ఈ శరీరం యొక్క బంధము నుంచి విడిపోయేటటువంటి స్థితి, జీవన్ముక్త స్థితి, అమరత్వస్థితి కేతువు వల్ల మీకు వస్తుంది.

**కేతువు ఎందుకు నచ్చడు అంటే, అమరత్వము ఎవరికి కావాలి?**

ప్రొద్దున్న ధ్యానానికి ఎంత మంది అమరత్వ కోరికలు ఉన్నవాళ్ళు వస్తున్నారో ఇప్పుడు మనం చూస్తున్నాం కదా! వాళ్ళందరూ మిగతా టైమ్‌లో మాత్రం గ్యారంటీగా రాగలుగుతారు.

అంచేత ప్రొద్దున్నా, సాయంత్రం ధ్యానం చేస్తూ అమరత్వాన్ని పొందాలి అనే కోరిక, ఇచ్ఛ కలగచేసేది కూడా కేతువే. దీన్ని మనసులో ఉంచుకుని ఇవాళ అకల్ట్ అనాటమీ యొక్క నెక్స్ట్ ఫేజ్‌కి వెళదాం.

**అకల్ట్ అనాటమీ యొక్క నెక్స్ట్ ఫేజ్ ఏమిటంటే,**

చోటు, ఆకాశము, స్పేస్.

ఆకాశము = అవకాశము.

కాశము అంటే ప్రకాశము, వెలుతురు అని కూడా అర్థం ఉంది. అంచేత,

- అకల్ట్ అనాటమీలో స్పేస్ అనే పదం చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది.
- సమర్థ సద్గురు స్పర్శ ధ్యానంలో కూడా మీరు ఈ స్పేస్ అనుభూతినే పొందుతారు.

ఓం ..............

అ ...... ఉ ...... మ్ .......... నిశ్శబ్దం.

ఆ నిశ్శబ్దము యొక్క అనుభూతి రావాలి మీకు.

❀ ఆ చోటులోంచి, ఆ అవ్యక్తములోంచి అన్నీ ఉత్పన్నమవుతున్నాయి.

ఖాళీ జాగాయే లేకపోతే ఆ వస్తువుని మనం అక్కడ పెట్టలేం. ఏదైనా ఒక వస్తువు ఉండాలంటే, ఆ వస్తువు పెట్టటానికి కావలసిన చోటు ఉండాలి.

❀ అంచేత ఏదైనా ఒక పదార్థము ఉత్పత్తి అవ్వాలంటే మనకి మొట్టమొదట ఏం కావాలి? చోటు కావాలి. అంటే లయం అయిపోయినటువంటి స్థితి కావాలి.

ఈ లయం చేసేటటువంటి శక్తికి పేరేం చెప్పుకున్నాం మనం?

ఈ పదాలు అర్థం చేసుకుంటూ ఉండండి మీరు. చాలా జాగ్రత్తగా ఈ పదాల యొక్క అవగాహన మీకు వెళ్ళాలి. శివుడు అనగానే సినిమాల్లో చూపించేటటువంటి శివుడు మీకు కనిపించకూడదు.

శివుడు అంటే లయకారకుడు.

**లయం అయ్యాక ఏం అవుతుంది?**

ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతుంది.

❀ ఏదైనా ఒక పదార్థము వేరొక పదార్థంగా మారాలంటే,

అది ముందు లయం అవ్వాలి.

దాని స్వరూపాన్ని అది కోల్పోవాలి.

**స్వరూపాన్ని కోల్పోయాక ఏమవుతుంది దానికి?**


మళ్ళా ఒక కొత్త స్వరూపం వస్తుంది.

ఇనుము ఉంది, ఏదో రకరకాల రూపాలతో రైల్వే పట్టాలులాగానో, ఇంకో విధంగానో ఉంది. దాన్ని వేరే రూపంగా మార్చాలి అంటే, ముందు ఆ రూపాన్ని దురోహితం, లయం చెయ్యాలి. లయం చేశాక కావలసిన రూపాన్ని ఇవ్వగలుగుతాం.

ఆ లయకారక చేతనత్వము శివుడు.

శివుడు అనే విశాల చేతనత్వములో ఈ రూపాలన్నీ రకరకాలైన తరంగాలు.

ఇక్కడ మనం కూర్చుని ఉన్నాం. ప్రతి తరంగానికి దానికి కావలసిన రూపం ఉంది. నీ రూపం వేరు, నీ రూపం వేరు, రకరకాలైన వేరు వేరు రూపాలు ఉన్నాయి. కానీ ఈ రూపాలన్నీ ఎక్కడ్నుంచి వస్తున్నాయి?



❋ ఈ శాంత స్థితిలోంచి మెల్లిగా పదార్థాలు బయటికి వస్తాయి.

ఈ టెక్నిక్‌ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. దీన్ని అర్థం చేసుకుంటే దేవతల చేతిలో ఉన్నటువంటి ఆయుధాలు మీకు అర్థం అవుతాయి. ఇదే మీరు సమర్థ సద్గురు స్పర్శ ధ్యానములో కూడా చెయ్యాలి.

***ఈ తరంగాలు ఏమిటి?***

నేను కావచ్చు, నువ్వు కావచ్చు, ఎవరైనా కావచ్చు, అన్నీ వేరు వేరు తరంగాలు.

***ఈ తరంగం ఏమవ్వాలి?***

ఆ శాంతస్థితిలో లయం అవ్వాలి.

లయం అయిపోయాక అందులోంచి ఏ రకమైన తరంగం ఉత్పత్తి చేయవచ్చు?

మీ ఇష్టం వచ్చినటువంటి తరంగాన్ని ఉత్పత్తి చేయవచ్చు.

✧ అంచేత ఎప్పుడైతే లయమైపోయారో, అప్పుడు ఏం చేయగలుగుతారు మీరు?

ఏదైనా చేయగలుగుతారు మీరు.
మీరు సర్వ సమర్థులు అవుతారు.

ఇది చేయనంత వరకూ కళ్ళు మూసుకుని కూర్చుంటే ఏమీ కాదు. మీరు ఈ ప్రయత్నంలో ఉండాలి.

శ్రీ ప్రతీ రోజూ మీరు ధ్యానం చేస్తొన్నప్పుడు రిపీటెడ్‌గా నేను మీకు చెప్పేది ఏమిటంటే, ఏమీ ఆలోచనలు లేనటువంటి స్థితిలో ఉండండి.

***ఆ స్థితి ఏమిటంటే,***

శూన్యము, ఆకాశము.

❋ ఆ ఆకాశంలోంచి అన్నీ బయటికి వస్తాయి. అన్నీ బయటికి వస్తాయి.

✧ ఒక చిన్న హైడ్రోజన్ పరమాణువు దగ్గర్నుంచి ఈ సోలార్ సిస్టమ్స్, ఈ గెలాక్సీస్ ఇవంతా కూడా ఎక్కడ్నుంచి వస్తున్నాయి?

చోటులోంచే ఆవిర్భవిస్తున్నాయి. చోటులోకే లయం అయిపోతున్నాయి.

శ్రీ ఇది మీరు నిద్రపోతోన్నప్పుడు చాలా జాగ్రత్తగా గమనించుకోవచ్చు.

మీరు ఉద్యోగం చేస్తున్నారు, వంట పన్లు చేస్తున్నారు, ఏవో పన్లు చేస్తున్నారు, వాడు మిత్రుడు అంటున్నారు, వీడు కాదు అంటున్నారు, అదంటున్నారు, ఇదంటున్నారు. మెల్లిమెల్లిగా మంచం మీదకి జేరారు. కళ్ళు మూసుకున్నారు.

***ఇంక మీరు ఏం చేస్తారు?***

ఆలోచించటం మానేస్తారు.

ఆలోచిస్తోన్న కొద్దీ నిద్ర పట్టదు ఇంక. ఆలోచనలు ఎక్కువయితే ఏం అవుతుంది? నిద్ర పట్టదు కదా!

**కాని సహజంగానే ఏమవుతోంది?**

మెల్లిమెల్లిగా ఒక ఆలోచన తరవాత ఒక ఆలోచన, ఒక ఆలోచన తరవాత ఒక ఆలోచన లయం అవుతూపోతాయి.

✧ అన్ని ఆలోచనలూ లయమైపోగానే నువ్వు కూడా ఉండవు, ఈ ప్రపంచం ఉండదు, ఈ బాధ ఉండదు.

రకరకాలైన బాధలతో నిద్రలోకి వెళతాడు. అవేవీ వాడికి అప్పుడు ఉండవు.

కానీ ఎప్పుడైతే మెలకువ వస్తుందో, అప్పుడే అన్ని బాధలూ వాడికి గుర్తొస్తాయి.

శ్రీ నిద్రపోయినప్పుడు ఏ బాధా లేదు.

శేయం సుఖమనాగతం

నువ్వు ఆ స్థితిలోనే ఉండిపోగలిగావనుకో ....?

నీకు శారీరకంగా చాలా బాధలు ఉండొచ్చు, ఆర్థికపరంగా చాలా బాధలు ఉండొచ్చు, రకరకాల బాధలు ఉండొచ్చు.

**ఈ బాధలన్నీ రాత్రి నిద్రలో ఏమయ్యాయని?**

ఏం తెలియవు మీకు.

**మళ్ళీ ఎప్పుడొస్తాయి?**

ఈ తరంగం ఎప్పుడైతే వస్తుందో, అప్పుడు.

**ఈ తరంగం ఏమిటి?**

"నేను" అనేటటువంటి చేతనత్వం.

అంచేత ఈ తరంగం ఎప్పుడైతే వస్తుందో, మళ్ళా ఈ బాధలన్నీ వచ్చేస్తాయి మీకు.

**చేతనత్వము యొక్క లభావంటితో ఋషులు ట్రిక్ ఏం చెప్తున్నారు అంటే,**

శ్రీ మెలకువగా ఉండి కూడా ఈ బాధలన్నీ మీరు వదిలేసుకోవచ్చు.

**ఎప్పుడు?**

ఈ ఆలోచనా రహిత స్థితిలో ఉండి.

యోగస్థః కురు కర్మాణి.

సింపుల్ ట్రిక్ అది. దీనికి మీరు తపస్సు చెయ్యాలా? వేదాలు చదవాలా?

శ్రీ ఏం చెయ్యక్కర్లేదు. ఏది చేసినా అద్దే అవుతుంది. ఏ ఆలోచనా పరంపరా కూడా మీకు ఉండక్కర్లేదు.

**అది ఎప్పుడు చెయ్యాలి?**

శ్రీ సూర్యోదయ, సూర్యాస్తమయ సమయంలోనే మీకు ఆ ట్రిక్ అర్థం అవుతుంది.

వచ్చినవాడు ఎప్పుడూ చేయగలడు. ఆ ట్రిక్ అర్థమైపోయి, దాంట్లో నిష్ణాతుడైనవాడు ఎప్పుడూ ఆ స్థితిలోనే ఉంటాడు. రానంత వరకూ మాత్రం మొట్ట మొదట ఆ అనుభూతి వచ్చేది సూర్యోదయ టైమ్‌లో అయినా రావచ్చు, సూర్యాస్తమయ టైమ్‌లో అయినా రావచ్చు. ఈ మధ్యన రాదు.

**మరి ఈ మధ్యన ఇదంతా ఎందుకు చెప్పు కుంటున్నాం?**

ఆ టైమప్పుడు ఇది గుర్తుండటానికి.

పరీక్ష రోజుల్లో మీరు మూడు గంటలే వ్రాయాలి. 3 గంటలే వ్రాయాలి కదా అని సంవత్సరం అంతా వ్రాయటం మానేస్తున్నామా మనం? ఏం చేస్తాం? మళ్ళీ మళ్ళీ వ్రాసుకుంటాం.

**ఎందుకు?**

పరీక్ష టైమ్‌లో దాన్ని కరెక్ట్‌గా చెప్పుకో గలగాలి కనుక.

- అంచేత ఈ విధమైన తరంగాలన్నీ లయమయిపోయే ఈ స్థితిని "బ్రహ్మ" అంటాం మనం.

ఈ పేర్లు గుర్తుంచుకోండి. చతుర్ముఖ బ్రహ్మ గురించి మనం మాట్లాడటం లేదు. **యతీనాం బ్రహ్మా భవతి సారథి** అంటే, ఈ స్థితి అది.

- ఈ స్థితి మీరు సహజంగానే తెచ్చుకో వచ్చు.

"నాకు చాలా బాధలున్నాయి!"

బాధలు ఉన్నప్పుడు చాలా ఈజీగా తెచ్చుకోగలవు.

**కానీ అది తెచ్చుకుంటే ఏమయిపోతుంది?**

శేయం దుఃఖమనాగతం

యతీనాం బ్రహ్మా భవతి సారథి

- ఈ శాంత స్థితి నుంచి "అ, ఉ, మ" అనే 3 శబ్ద తరంగాలు స్పందిస్తాయి.

ఇది జాగ్రత్తగా అర్థం చేసుకుని మీరు మళ్ళీ మళ్ళీ దాన్ని నెమరు వేసుకుంటే తప్ప, అర్థమయ్యీ అర్థమవనట్టుంటుంది.

**ఆ శాంతస్థితిలో ఏం ఉంది?**

ఏమీ లేదు. ఏమీ లేదక్కడ.

**అన్నీ ఏ స్థితిలో ఉన్నాయి?**

లయమైపోయి ఉన్నాయి.

- సృష్టి ఆదిలో విష్ణువు కూడా నిద్ర పోయి ఉన్నాడు. పరిపాలనా శక్తి మొత్తము నిద్రపోయి ఉంది.
- శివుడు కూడా మొత్తము లయం చేసే శాడు.
- బ్రహ్మ ముందే లయమైపోయాడుగా! సృష్టి అయిపోగానే బ్రహ్మ పోతాడు. పరిపాలనా శక్తి విష్ణువుది కాని, బ్రహ్మ ది కాదుకదా! బ్రహ్మ సృష్టించుకుం టూ పోవటమే.

అంచేత,

బ్రహ్మ లయం అయిపోయాడు.
శివుడు లయం చేసేశాడు.
విష్ణువు నిద్రపోయాడు.

ఆ స్థితి ఊహించుకోండి.

సీక్రెట్ డాక్ట్రిన్‌లో మొట్టమొదటి ఒకటిన్నర స్టేంజాస్ ఇవే చెప్తాయి.

ఈ స్థితి మీరు ఊహించండి. ఈ స్థితిని ఊహించటానికి మీకు నేను రెండు ఉదాహరణలు ఇచ్చాను ఇప్పుడు కూడా.

① పడుకున్నారు మీరు, నిద్రపోతున్నారు. తొమ్మిది, తొమ్మిదిన్నరకి అలసి పోయి నిద్రపోయారనుకుందాం. పది గంట లకి ఎవడో తలుపు కొట్టాడు. మీరు నిద్రలేస్తారు.

② పడుకున్నారు అలాగే అలసిపోయి, ప్రొద్దున్న అయిదున్నరకి ఎవడో తలుపు కొట్టాడు, మీరు నిద్రలేచారు.

**రెండు మానసికస్థితులు ఒకలాగే ఉంటాయా?**

ఉదాహరణ అర్థం చేసుకోండి, ఈ స్థితి అర్థమవుతుంది మీకు.

బాగా అలసిపోయాం. ఇంక ఎప్పుడు పడుకుంటామా అనే మనస్సుతో ఉన్నప్పుడు భోజనానికి కూడా పిలిచారు వాళ్ళు. అంత వరకు ఆగలేక పడుకుండిపోయావ్.

అలా పడుకున్నప్పుడు రెండు సంఘటనలు జరిగాయనుకోండి.

ఒకటేమిటంటే, పడుకున్న అర గంట కి ఎవరో లేపేశారు. నువ్వు నిద్ర లేచావు.

అలా కాకుండా ఇంకొకలాగ జరిగింది. ప్రొద్దున్న ఐదున్నర వరకు నిన్ను నిద్ర పోనిచ్చారు. అప్పుడు నువ్వు నిద్రలేచావు.

**ఏమిటి తేడా రెండింటికీ?**

✷ ఒకదాంట్లో మీకు చిరాకు ఎక్కువగా ఉంటుంది. మీరు విసుక్కుంటారు.

ప్రొద్దున్న ఐదున్నరకి లేపితే? చాలా ఉత్సాహంగా, ఫ్రెష్‌గా ఉంటారు.

**అంచేత ఈ లయస్థితిలో మార్పులు ఉన్నాయా, లేవా అని?**

అది చెప్పటానికి నేను ఈ ఉదాహరణలు ఇచ్చాను. లయస్థితే. తొమ్మిదిన్నరకి నిద్రలేచినప్పుడు, ప్రొద్దున్న అయిదున్నరకి నిద్రలేచినప్పుడు వాడు ఉన్నది గాఢనిద్రలోనే ఉన్నాడు. అందులో డౌటు లేదు.

✷ కాని తొమ్మిదిన్నరకి నిద్రలేచినప్పుడు ఏ స్థితిలో ఉన్నాడు?

-- లయకారకుడి యొక్క శక్తి ఎక్కువగా ఉంది, చికాకు ఎక్కువగా ఉంది.

✷ ప్రొద్దున్న నిద్రలేస్తున్నప్పుడు ఎవరి శక్తి ఎక్కువ ఉంది?

-- బ్రహ్మ క్రియేటివిటీ ఎక్కువ ఉంది.

☞ అంచేత బ్రాహ్మీస్థితిలో మీరు ఎక్కువ సాధనలు చేయండి.

ఆ ఉదాహరణ అర్థం చేసుకోండి.

అంచేత చూడటానికి లయమే, గాఢ నిద్రలో ఉన్నాడు. కానీ ఆ గాఢ నిద్ర యొక్క స్థితులు వేరు వేరుగా ఉంటాయి.

ఆ వేరు వేరు స్థితుల్ని సీక్రెట్ డాక్ట్రిన్ లో ఒకటిన్నర స్టేంజాల్లో బ్లావెట్స్కీ వర్ణించింది. అది చాలా మందికి అర్థం కాదు. ఎందుకు అర్థంకాదు అంటే దీన్ని పట్టుకోరు.

- లయస్థితి అంతా ఒకలాగ ఉండదు, చాలా తేడాలు ఉంటాయి.

నిద్రలోనే ఎవడి నిద్ర వాడికి వేరు వేరుగా ఉంటుంది. ఆ సాధన, అదంతా కూడా చాలా తమాషాగా ఉంటుంది. సమర్థ సద్గురు స్పర్శలో అర్థమవుతాయి ఇవి మీకు. ప్రొద్దున్న, సాయంత్రం మీరు చేసే ధ్యానంలో ఇవన్నీ కూడా ఒకదాని తరవాత ఒకటి మీకు అవగాహనకొస్తాయి.

- అంచేత ఈ చోటులోంచి క్రియేటివిటీ
  - సృజనాత్మకశక్తి,
  - పరిపాలనా శక్తి,
  - లయము చేసేటటువంటి శక్తి, ఈ మూడు శక్తులు ఉద్భవిస్తాయి.
  - ఈ 3 త్రిశూలం యొక్క లక్షణాలు.

అంటే ఆ ఒకటే చేతనత్వము మూడు రకాలుగా పనిచేస్తూ వుంటుంది.

- సృజనాత్మకమైన శక్తిగా పనిచేస్తూ ఉంటుంది.
  - సృజింపబడిన దాన్ని నష్టపోకుండా ఉంచుకునేటట్లు చేస్తుంది.
  - లయకారకశక్తి, లయమైపోయేటట్లు చేస్తుంది.

ఇల్లు కట్టుకోవాలి, ఇటుకలు తెచ్చుకుంటాం, సిమెంట్ తెచ్చుకుంటాం, నానా గందరగోళం చేస్తాం.

**ఏ శక్తి పనిచేస్తోంది?**

క్రియేటివిటీ.

కట్టేసుకున్నారు, ఇంక దాన్ని నీట్‌గా ఉంచుకోవాలి. ఏం పనిచేస్తోంది?

విష్ణువు యొక్క శక్తి పనిచేస్తోంది.

మళ్ళా ఫస్ట్ ఫ్లోర్ వెయ్యాలనుకుంటారు. మరి ఫస్ట్ ఫ్లోర్ వెయ్యాలంటే మళ్ళా తీసేయ్యాలిగా ఆ బిట్. తీసేసి మళ్ళా వేసుకుంటారు.

- అంచేత ఈ మూడు శక్తులు గురించి స్పిరిట్యువలిజమ్ కోసం, ఆధ్యాత్మికత కోసం మనం చదువుకోవటంలేదు. మీ జీవితంలో అది జరుగుతోంది.

ప్రతిసారి ఈ మూడింట్లో మీరు ఏదో ఒక పని చేస్తూవుంటారు.

- 2 గంటలకి రావాలనుకుని, ఫోంచేసి నిద్రపోయారు. ఏ శక్తి పని చేసింది? లయశక్తి, శివుడు పని చేశాడు.

- కాదు, లేచివెళ్ళాలి అని ప్రక్కవాళ్ళకి చెప్పి పడుకున్నారు. పరిపాలనా శక్తి పనిచేసింది.
- లేదు, మీ అంతట మీరే చెప్పుకుని పడుకున్నారు. బ్రాహ్మీశక్తి పనిచేసింది.

అంచేత ఈ శక్తులు నిత్యజీవితంలో ప్రతీ చోటా, అడుగు అడుగునా పనిచేస్తూ ఉంటాయి. వీటినే మనము సత్వ, రజ, తమోగుణాలు అంటాం.

- బ్రాహ్మీశక్తి రజస్సు. ఎంచేత అంటే, ఏదైనా కట్టాలంటే పరిగెట్టాలిగా నువ్వు! కట్టేసిన తరవాత నువ్వేం చేయక్కర లేదు. విష్ణువు, సత్వగుణము.

-- తరవాత లయము.

ఇవి గుర్తుంచుకోండి మీరు. ఇక్కడతో మనం ఇవాల్టికి అకల్ట్ అనాటమీ పూర్తిచేశాం.

**అకల్ట్ అనాటమిలో మనం ఏం చదువుకున్నాం?**

- 7 గ్రహాలు ఉంటాయి. వీటి ద్వారా మన శరీరాలు నిర్మించబడతాయి.

-- ఈ శరీర నిర్మాణానికి ఆధారము ఆకాశము.

-- ఈ ఆకాశము లయస్థితిలో ఉన్నప్పుడు సార్వజ్ఞ బీజం, సర్వసమర్థత, సర్వవ్యాపకత్వము, అంతా, ఏ రకాలైన రూపము మీ జీవితాలకి ఇవ్వాలనుకుంటున్నారో, ఆ రూపము మీరు ఇవ్వగలుగుతారు.

- ఆ రూపములోంచి 3 రకాలైన యాక్టివిటీస్ డెవలప్ అవుతాయి.

-- క్రియేటివ్ యాక్టివిటీ, సృజనాత్మకమైనటువంటి శక్తి.

-- సస్టైనింగ్ యాక్టివిటీ, ఉన్నదున్నట్టు ఉంచుకోవటం. పరిపాలనాశక్తి.

మూడవది వినాశకరం అని కాదది, ట్రాన్స్‌ఫర్మేషన్. ఒక రూపంలోంచి ఇంకొక రూపములోకి మార్చివేసేటటువంటి శక్తి.

- ఈ మూడు శక్తులు నిరంతరం మీలో పనిచేస్తూవుంటాయి. ప్రతీ వ్యక్తిలోనూ పనిచేస్తూవుంటాయి.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

**ఆ గురువు ఎక్కడున్నాడు?**

నీలోనే ఉన్నాడు.


సః పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్

అది బేసిస్.

స్వస్తి

# వేదిక్ వాస్తు

(12.9.99 మరియు 19.9.99 న ఇచ్చిన ఉపన్యాసములు)



## 12.9.99 న వేదిక్ వాస్తుపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

అకల్ట్ అనాటమీ తరవాత వాస్తులోకి వస్తాం. అంచేత నెక్స్ట్ 15 మినిట్స్ వేదిక్ ఆర్కిటెక్చర్ గురించి తెలుసుకుంటాం.

- వాస్తు ముందు వేదిక్ కలిపాం మనం. అంచేత వాస్తుకి, వేదిక్ వాస్తుకి తేడా ఏమిటో ముందు మనకి స్పష్టంగా అర్థమవ్వాలి. ప్లస్,
- వాస్తు మీద పెద్దగా మనకు ఇంట్రెస్ట్ లేదు. ఈ వేదిక మీద ఇంట్రెస్ట్ ఉంది.
- కానీ ఆ వాస్తు లేనిదే ఈ వేదము రాదు.
- మనం ఉంటోన్న ఇళ్ళన్నీ కూడా వాస్తు రాహిత్యముతో ఉన్నటువంటి ఇళ్ళు ఉన్నాయి కనుక వేదములు అభివృద్ధి చెందుట లేదు.

అది ఫస్ట్ పాయింట్ మీరు వ్రాసేసుకోండి.

① వాస్తు కరెక్ట్‌గాలేని చోట వేదవిజ్ఞానము పనిచేయదు.

**ఏ విధంగా?**

కనెక్షన్ కరెక్ట్‌గా లేకపోతే ఎలక్ట్రిసిటీ పనిచేయదు. నేను చాలా కరెక్ట్‌గా పెట్టాను, కాని ఒకచోట సన్నగా సర్క్యూట్ బ్రేక్ అయిపోయింది అంటే, కరెంట్ రాదు మీకు.

కానీ ప్రస్తుతం ఎలాంటి పరిస్థితిలో ఉంది? లూజ్ కనెక్షను. మధ్యన ఎవరో ఒకసారి అలా మొట్టికాయ మొడుతూ ఉంటే మళ్ళా కనెక్షన్ వస్తూవుంటుంది.

చెప్పినప్పుడు కనెక్షన్ వస్తోంది. తరవాత మళ్ళా కనెక్షన్ పోతోంది. అంచేత మళ్ళా సాయంత్రం ఏంచేశారు మీరు అని అడిగితే ఏమవుతోంది? ఆ ఫ్లో రావటం లేదు. ఎక్కడ దెబ్బతిన్నాం మనం? వాస్తులో.

- ఈ వేదిక్ వాస్తు మళ్ళా సూర్యుడు మీదే ఆధారపడి ఉంటుంది.

**ఎంచేత సూర్యుడు మీద ఆధారపడి ఉంది?**

దిశలన్నీ కూడా సూర్యుడు మీదే ఆధారపడి ఉన్నాయి కనుక.

ఇది రెండవ పాయింట్.

② వాస్తు దిశ మీద ఆధారపడి ఉంటుంది. డైరెక్షన్.

మనకి రోజులో 12 రాశులు తిరుగుతాయి కదా! ఒకొక్క రాశిలో సూర్యుడు ఒకొక్క విధంగా కిరణాలు కలిగి ఉంటాడు.

అంచేత ఆ డైరెక్షన్‌లో ఉన్నటువంటి సూర్యుడు యొక్క అన్ని కిరణాలు మీరు ఉపయోగించుకోగలిగితే మాగ్జిమమ్ బెనిఫిట్ వస్తుంది.

| రాశి | కిరణాలు |
|---|---|
| మేషము | 8,000 |
| వృషభము | 9,000 |
| మిథునము | 10,000 |
| కర్కాటకము | 10,000 |
| సింహము | 11,000 |
| కన్య | 9,000 |
| తుల | 8,000 |
| వృశ్చికము | 7,000 |
| ధనస్సు | 6,000 |
| మకరము | 5,000 |
| కుంభము | 6,000 |
| మీనము | 7,000 |

ఈ కిరణాలను మీరు ఉపయోగించుకోలేకపోతే ఆ బెనిఫిట్ రాదు.

**సూర్యుడు యొక్క ఈ కిరణాలన్నీ ఎక్కడ్నుంచి పుట్టుకొస్తున్నాయి?**

స్పేస్, చోటులోంచి.

ఋచో అక్షరే పరమేవ్యోమన్
యస్మిన్‌దేవా అధివిశ్వే నిషేదుః
యస్తన్నవేద కిం ఋచాకరిష్యతి
య ఎతద్విదుః స ఇమే సమాసతే

- వ్యోమన్! మొత్తము మేజిక్కు అంతా ఆ వ్యోమన్‌లో, ఆ ఆకాశంలో ఉంది.

**మీరు ఉండేటటువంటి ఇంట్లో ఏం ఉంది?**

ఆకాశం ఉంది. అంచేత,

- మీరు నివసిస్తున్న ఇల్లు యొక్క ఆ ఋక్కులు ఎలా ఉన్నాయి,
  దిశలు ఎలా ఉన్నాయి,
  పరమే వ్యోమన్ ఎలా ఉన్నది అని
  తెలిపే శాస్త్రము వేదిక్ వాస్తు.

నువ్వు చోటు కాదు అక్కడ చూడవలసింది, పరమే వ్యోమన్. నీ ఇంట్లో ఉన్న ఆ ఖాళీ ప్రదేశంలో ఏ ఋక్కులు అక్కడ పలుకుతాయి?

ఋక్కులు అన్నీ ఇక్కడే ఉన్నాయిగా! ఋక్కులన్నీ ఆ ఆకాశంలోనే ఉన్నాయి.

- నువ్వు ఉన్నటువంటి ఇంట్లో ఆ ఋక్కు ఎలా పలుకుతోంది?


-- ఏ ఋక్కు పలుకుతోంది?

ఏ ఋక్కు ఎలా పలుకుతోందో చాలా స్పష్టంగా చెప్పారు వాళ్ళు. ఇది ఈ ఆర్డర్‌లోనే మీరు గుర్తుంచుకొని, దీన్ని డెవలప్ చేసుకోవాలి. నెక్స్‌ట్ సన్‌డే వరకు మీకు హోమ్ వర్కు ఇదే.

ఈ టైమప్పుడే కలుసుకొని డిస్కస్ చేసుకోండి. అందరూ ఈక్వల్‌గా షేర్ చేసుకోండి. కానీ ఒకళ్ళకి, నేచురల్‌గా తెలుసున్న వ్యక్తికి కొంచెం మేజర్ షేర్ ఇవ్వండి. చెప్పేశాక డిస్కస్ చేసుకోండి.

**అంచేత వాస్తు యొక్క మెయిన్ యాంగిల్ దేని మీద ఆధారపడి ఉంటుంది?**

దిశ మీద ఆధారపడి ఉంటుంది.




ఈ దిశలు వాస్తుకి బేసిక్ డైరెక్షన్స్.

సాధారణంగా మేప్ పాయింటింగ్‌లో ఎప్పుడూ నార్త్ పైకి పెడతాం మనం.

- కానీ యంత్ర విజ్ఞానం, వాస్తు విజ్ఞానంలో పై విధంగా దిశలు వేస్తాం.

యంత్రవిద్యలో తూర్పు ఇంపార్టెంట్ డైరెక్షన్.

తూర్పు : ఈ డైరెక్షన్ గ్రోత్ (అభివృద్ధి).

పశ్చిమం : ఇది ఎప్పుడూ డెత్, నిద్ర.

డెత్ అనే మాటకు కొంచెం అలవాటు పడి, చాలా ఆనందదాయకమైన మాటగా మీరు అలవాటు చేసుకోండి.

లేకపోతే తూర్పు జాగ్రదావస్థ,
పశ్చిమం నిద్ర.

ఉత్తరం: ఆధ్యాత్మికమైన క్రియాకలాపాలు.

ఆధ్యాత్మికమైన క్రియాకలాపాలు అనగానే మొట్టమొదట మనకి వచ్చే ఫీలింగ్ ఏమిటంటే, ఇవి మనకి ఎందుకూ పనికిరాని యాక్టివిటీస్ అని. అంతేగా!

**ఎందుకు అటువంటి మనస్సు వస్తోంది అంటే,**

మన జీవితంలో ఈ వేదిక్ అనేటటువంటి రిలేషన్‌షిప్ లేదు.

ఆ రిలేషన్‌షిప్ వస్తే మనకి పనికి వచ్చేవి ఇవి మాత్రమే.

అంచేత ఈ ఉత్తరం దిక్కుకి మనం చేసేవన్నీ కూడా ఆధ్యాత్మిక క్రియాకలాపాలు కాని, మన యొక్క గురువు మనకి చెప్పిన క్రియాకలాపాలు కాని.

***అంచేత ఉత్తరదిశలో ఏం పెడతాం మనం?***

గురు పాదుకలు పెడతాం. గురువు యొక్క, గురుగ్రహం యొక్క ఉపస్థితిని స్థల ప్రదక్షిణలో చేసుకుంటూ ఉంటాం.

***అంచేత మనం చేసే ప్రతి పని ఎలా ఉండాలి?***

- ఉత్తరాభిముఖంగా ఉండాలి.
  లేకపోతే తూర్పు వైపు ఉండాలి.

***ఎంచేత?***

తూర్పు గ్రోత్‌కి సంబంధించింది.

కొన్ని పనులు తొందరగా అయిపోతే బావుణ్ణు, ఇంక ఈ పనులు నేను చేయకుండా ఉంటే బావుణ్ణు అని తూర్పు దిక్కుగా తిరిగి చేశావనుకో, ఏం అవుతుంది? ........

***అంచేత ఏం చేయాలి?***

- ఆ దిశను ఉపయోగించుకోకూడదు. వేటికి? ఇది వద్దులే అనుకునే వాటికి.
- కానీ దాని గురించి ఎక్కువ ఎందుకు డిస్కస్ చేయనంటే, ఆ దిశని మిస్ యూజ్ చేసే ప్రమాదం ఉంది.

నైరుతి : ప్రొటెక్షన్, రక్షకుడు. ఈ దిశకి అధిదేవత దుర్గ, సింహవాహిని.

ఎందుకో నైరుతి అంటే గాభరా పడతాం మనం. కానీ ఇది చాలా ప్రొటెక్షన్ ఇచ్చే డైరెక్షన్. కానీ ప్రొటెక్షన్ ఫ్రమ్ వాట్? మనకి ఏది వద్దో దాని నుంచి ప్రొటెక్షన్ ఇస్తుంది.

దక్షిణం : యముడు. దండం పట్టుకున్నవాడు. డిసిప్లిన్.

- అంచేత డిసిప్లిన్డ్ యాక్టివిటీ ఏదైనా మీరు చేయదల్చుకుంటే దక్షిణం.
- -- మీరు ఏదైనా ప్రొటెక్షన్ కనుక పొందదల్చుకుంటే నైరుతి.
- నైరుతికి, పశ్చిమానికి మధ్య ఏరియాలో స్టడీ రూమ్ పెట్టుకోమంటాడు. ఎందుకు పెట్టుకోమన్నాడో నేను తరవాత ఆలోచించి చెప్తాను.

ఈశాన్యం : ఇక్కడ పూజ గది. ఎంచేత?

- ఉత్తరం వైపు గురువు,
  తూర్పు వైపు గ్రోత్.

<u>ఈ రెండింటి ప్రభావం ఇక్కడ ఉంటుంది.</u>

***కాని మనం దేన్ని పూజిస్తాం?***

ఈ మొత్తము వాస్తు దేని మీద ఆధారపడి ఉందని చెప్పాను?

ఠరమే శ్శూన్యమ్.

- అంచేత ఆ ఈశాన్య ప్రదేశం <u>ఖాళీగా ఉండాలి.</u>

అక్కడ వస్తువుల్ని పెట్టావు అనుకో.

అక్కడున్న పరమే వ్యోమన్ తగ్గుతుందికదా! అంచేత ఈశాన్యంలో బరువు ఉండకూడదు.

మనం ఈ పాయింట్స్ గుర్తుంచుకుంటాంకాని, ఎందుకు ఉండకూడదో మనకి తెలిసినప్పుడు ఇవి కంఠతా పట్టక్కర్లేదు. కామన్‌సెన్స్ యాస్పెక్ట్ చూసుకుంటే చాలు. అప్పుడు అక్కడ బరువులు పెట్టవు కూడా.

**ఎంచేత?**

- ఈశాన్యంలో బరువులు పెట్టిన ప్రతీ క్షణమూ కూడా ఉత్తరం నుంచి గురువు అనుగ్రహం వచ్చే పరమే వ్యోమన్‌లో ఉన్న ఋక్కులు.
- -- తూర్పు నుంచి మీ అభివృద్ధికి కావలసిన పరమే వ్యోమన్‌లో ఉన్న ఋక్కులు మీకు రావు.

**ఇవి రెండూ లేకపోతే మన జీవితాలు ఎలా అవుతాయి?**

నాశనం అయిపోతాయికదా!

**అంచేత ఈశాన్యం కరెక్ట్‌గా లేకపోతే మన ప్రయత్నం ఏం చేయాలి?**

ఈశాన్యాన్ని పెంచుకోవటానికి ప్రయత్నం చేస్తాం. ఈశాన్యము పెంపు చాలా మంచిది అంటారు వాస్తులో.

అంచేత పెర్‌ఫెక్ట్ స్క్వేర్ ఉన్నా కావాలని ఈశాన్యాన్ని మనం పెంచుతాం. అంటే మనకి ఎక్కువ ఋక్కులు కావాలని.

**ఏ ఋక్కులు వస్తాయి ఇక్కడ ఈశాన్యంలో?**

ఆధ్యాత్మికమైన ఋక్కులు, లేకపోతే గ్రోత్‌కి కావలసిన ఋక్కులు వస్తాయి.

అక్కడకి ఆపుదాం దీనిని.

**అంచేత వాస్తులో మొట్టమొదట మనం ఏం చదువుకున్నాం?**

వాస్తు అనగా చోటుని
ఉపయోగించుట.

**చోటుని ఉపయోగించుట అంటే అర్థం ఏమిటి,**

ఋచో అక్షరే పరమేవ్యోమన్
యస్మిన్దేవా అధివిశ్వే నిషేదుః
యస్తన్నవేద కిం ఋచాకరిష్యతి
య ఇతద్విదుః స ఇమే సమాసతే

- మొత్తము వేదిక్ నాలెడ్జికి ఈ ఋక్కే ఇంపార్టెంట్. ఈ ఋక్కులోంచి అన్నీ పుట్టుకొచ్చాయి.

నేచురల్‌గా ఈశాన్యానికి ఎగ్జాట్ ఆపోజిట్ నైరుతి. మొత్తం బరువులన్నీ తీసుకెళ్ళి అక్కడ పడేస్తాం. బరువులంటే బాధ్యతలు.

కానీ మనం ఇప్పుడు ఏం పడేస్తున్నాం? వస్తువుల్ని పడేస్తున్నాం.

**పడేయాల్సింది ఏమిటంటే,**

బరువు బాధ్యతలను. అంచేత నైరుతిలో మనం బరువు బాధ్యతల్ని వదిలేసి, దుర్గాదేవికి అప్పజెప్తాం, ఖడ్గవాహినికి అప్పజెప్తాం.

కాని ఇంక అటు డిస్కషన్ వద్దు, 15 నిముషాలు టైమయిపోయింది. ఇప్పటి వరకు చెప్పిన వాటిని ఉపయోగించుకోండి.

స్పేస్, స్పేస్ యొక్క దిశ. ప్రతీ దిశకి ఒక విశేషమైనటువంటి అర్థము ఉంది.

తూర్పు గ్రోత్,
దక్షిణము డిసిప్లిన్.

అంచేత డిసిప్లిన్గా ఉండాలి కనుక గురువు ఉత్తరముఖంలో కూర్చుంటే, శిష్యులు దక్షిణాభిముఖంలో కూర్చోవటం అనేది ఐడియల్ కండిషను. గురువు దగ్గర నుంచి వచ్చే కిరణాలు చెప్తోన్న వక్తలో ప్రవేశించి, అవి మీలో డిసిప్లిన్ని ప్రోది చేస్తాయి.

**తూర్పువైపు ఎందుకు కూర్చుంటాం?**


డెవలప్ అవటానికి.

అంచేత సాధన తూర్పు వైపు చేస్తాం, నేర్చుకోవటం ఉత్తరం వైపు ఫేస్ అయిన వ్యక్తి వైపు కూర్చుని సాధన చేస్తాం.

వాస్తు యొక్క బిట్స్ ఇవి.

ఈ మిగతా ఏడు రోజులు దీన్ని మీరు డెవలప్ చేసుకోండి. ఇది దాటి వెళ్ళకండి మీరు. ఎంత వరకు చెప్పానో అది ముందు అర్థం చేసుకోండి. ఉన్నది మీరు బాగా మథించాక ఇది యాజటీజ్ ఒకొళ్ళకొకళ్ళు చెప్పుకోవాలి. నువ్వు నాకు చెప్పేదేంటి అని కండి ఎవరూ కూడా. నేర్చుకోండి అది. నేర్చుకోకపోతే ఇంత స్లోగా, సిస్టమేటిక్గా రేపు ఉండదు. ఈ 15, 15 నిమిషాల డోసులు మీవి అయిపోవాలి. మళ్ళీ వీటికి క్లాసులు తీసుకోవటం ఉండదు.

స్వస్తి



## 19.9.99 న వేదిక్ వాస్తుపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం. ఈ దిశల యొక్క పరిస్థితులు అవగాహన చేసుకోండి. ఈ అవగాహన మీకు మనస్సులో పూర్తిగా ఉంటే తప్ప వాస్తు అర్థం కాదు.

- ఇప్పుడు వాస్తు గురించి చెప్తోన్న వాళ్ళకి కూడా వాస్తు గురించి ఏమీ తెలియదు. బట్టీ కొట్టుకుని చెప్పటమే.
- చాలా పుస్తకాలు నేను చదివాను, ఒక ఇద్దరు కాస్త అనలిటికల్ యాస్పెక్ట్‌తో వ్రాశారు కాని,

సూర్యుడు మీద ఆధారపడే ఈ వాస్తు ఎలా డెవలప్ అయిందో వాళ్ళకి అవగాహన లేదు.

మనము సూర్యవిజ్ఞానం గురించి, పతంజలి యోగశాస్త్రం గురించి, వేదాలు గురించి చదువుకుంటున్నాం.

**వాస్తు అనేది ఎందుకు అంటే,**

- మనము చదువుకున్న సూర్యవిజ్ఞానం మనము జీవిస్తోన్నటువంటి ఇంటి మీద ఎలాంటి ప్రభావం చూపిస్తోంది?

అనారోగ్యంతో ఒక వ్యక్తి బాధపడుతున్నాడు. టీబీ, దగ్గుతున్నాడు, నెత్తురు కక్కుకుంటున్నాడు.

- తడిగా ఉన్న ప్రదేశంలో తలుపులన్నీ వేసేసి, ఫ్యాన్ పెట్టేసి వాణ్ణి వదిలేశారనుకోండి, వాడి పరిస్థితి ఏమౌతుంది?

10 రోజులు బ్రతికేవాడు ఒక గంటలో పోతాడు.

కాదు, సూర్యుడు వచ్చే చోట, పొడిగా ఉండే చోట, డ్రై ఎయిర్, తడిలేని పొడిగాలి వచ్చే చోట వాణ్ణి పెట్టారనుకోండి, అనేక టీబీ శానిటోరియమ్స్ అలాంటి చోటే ఉంటాయి. ఎత్తుగా, కొండల్లో పొడిగా ఉండే చోట, అనేక చెట్లు ఉండే చోట ఉంటాయి.

అక్కడకి వెళ్ళేసరికే వాడికి సగం రోగం పోతుంది.

- వాస్తు ప్రభావం లేదని వాదించే వాళ్ళకి ఇది పెద్ద ఉదాహరణ.

"పరిస్థితులు మా జీవితాన్ని శాసించవు!"

- ఎవడు చెప్పాడు శాసించవని?

కచ్చితంగా శాసిస్తాయి.

**శాసిస్తాయి అని తెలిసిన తరవాత తెలివైనవాడు ఏం చేయాలి?**

ఆ సైన్సు తెలుసుకుని ఆ పరిస్థితుల్ని మార్చుకోవచ్చు.

- అందుకే గ్రహాల్ని మార్చుకోలేం కాని, వాస్తుని మార్చుకోగలము.
- వాస్తుని మార్చుకోవటం వల్ల గ్రహముల యొక్క దశను మార్చుకోవచ్చు అన్నది ఋషులు అందజేసినటువంటి అద్భుతమైనటువంటి విజ్ఞానము.
- అంచేత మీ జీవితాన్ని మార్చేసుకోవాలి అంటే వాస్తు సక్రమంగా తెలియాలి.

***అందరికీ తెలుసున్నటువంటి వాస్తు ఏమిటి?***

నైరుతి ఎత్తుగా ఉండాలి,
ఈశాన్యం పల్లంగా ఉండాలి.

తిరుపతిలో అలా లేదు. చాలా చోట్ల దీనికి ఎగెనెస్ట్‌గా ఉంది. మరి తిరుపతిలో అష్టైశ్వర్యాలకి తగ్గుదల ఏం లేదా? ఆయన పాపం ఋణ బాధాగ్రస్తుడే అన్నది మర్చిపోకండి. వాస్తు దోషాలు లేవు తిరుపతిలో అని చాలా మంది పాపం అనుకుంటారు.

అప్పుచేసి పప్పుకూడుస్వామి ఆయన. జగద్గురువే. అందులో గలాటా ఏం లేదు.

కానీ వాస్తు ఎఫెక్ట్ దేవతలని కూడా ఎలా కొడుతుందో చూడండి. తిరుపతిలో ఆగ్నేయం కరెక్ట్‌గా లేదు.

- ఆగ్నేయం కరెక్ట్‌గా లేకపోతే ఋణాలు ఉంటాయి.

వెంకటేశ్వరస్వామి కంటే పెద్ద ఋణ బాధాగ్రస్తుడ్ని ఒక్కడ్ని చూపించండి పాపం. లేదు. అంచేత వాస్తు ఎవరికైనా ఒకటే.

వాస్తు గురించి ఒక కథ చెప్తూవుంటారు. ఈ కథ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. శివపార్వతులు ఉండాలని ఒక ఇల్లు కట్టించుకున్నారు. ఇల్లేముంది, ఒక నగరమే. శివపార్వతులు కట్టించుకుంటే చిన్న గదులు అవేం ఉండవుకదా! ఒక మహానగరాన్ని నిర్మించుకున్నారు.

నిర్మించుకున్న తరవాత మరి గృహప్రవేశం చేయాలికదా! గృహప్రవేశం చేయటానికి మంచి బ్రాహ్మడు ఎక్కడ దొరుకుతాడు అని వెతికి వెతికి వెతికి, మరి శివుడికి ఎవరు దొరుకుతారు? రావణాసురుడు దొరికాడు. గృహప్రవేశానికి పురోహితుడిగా రావణాసురుడ్ని పెట్టుకున్నాడు.

రాక్షసుడే కాని, మరి రావణాసురుడి యొక్క ఆ స్థాయిని మీరేం తక్కువగా అంచనా వేయకండి.

***గురువుగారు చెప్తూవుంటారు కదా,***

కోతినే కాని హనుమంతుడ్ని.
ఎలుగుబంటినే కాని జాంబవంతుడ్ని.
పక్షినే కాని జటాయువుని.

అలాగ రావణాసురుడే, కాని అద్భుతమైన తపశ్శాలి, అద్భుతమైన పురోహితుడు.

చేశాడు. మరి దక్షిణ ఇవ్వాలి కదా!

"నువ్వు కోరుకో!" అన్నాడు శివుడు.

"ఈ ఇల్లు నాకు ఇచ్చేయ్!" అన్నాడు.

అందుకే జాగ్రత్తగా ఎన్నుకోవాలనేది.

"తీసుకో, ఫో!" అన్నారు.

అది రావణాసురుడి చావుకి కారణం అయింది. లంక!

రావణాసురుణ్ని మీరు మామూలుగా తలపలేరు. మహా శాస్త్ర పండితుడు. కానీ ఈర్ష్య ఉండే, శివపార్వతులు ఈ ఇంట్లో ఉంటారా? ఆ ఈర్ష్య ఏం చేసింది వాళ్లి? అదే తమోగుణం, అసురీగుణం.

"నాకిచ్చేయ్!" ఇచ్చేశారు వాళ్ళు.

- కావాలని కట్టించిందే! వాళ్ళకి తెలుసు అది ఉమసుగాడని.
- అంచేత వాస్తు దోషం రావణాసురుణ్ని వదిలిపెట్టలేదు. జీవించాడు కొన్నాళ్ళు ఏదో బాధతో, అది వేరే విషయం.

అంచేత జాగ్రత్త!

"మేం ఏం చేయాలి మాష్టారు! వాస్తు రీత్యా మార్చుకోవటం మాకు కుదరటం లేదు మాష్టారు!"

నాకు తెలియదది. శాస్త్రం చెప్తూ ఉన్నప్పుడు శాస్త్రజ్ఞుణ్ని. శాస్త్రం లేనప్పుడు బయట ఉంటే కామన్‌సెన్స్ అంటాను నేను కూడా మీలాగే.

- కానీ శాస్త్రం గురించి చెప్తూ ఉన్నప్పుడు మాత్రం అదంతే. పద్ధతి పద్ధతే.

చాలామంది అంటారు, "మరి మేం అద్దె ఇళ్ళల్లో ఉంటున్నాంకదా!"

మీ అంత అదృష్టవంతులు ఎవరూ లేరు. స్వంత ఇల్లు ఉన్నవాళ్ళు మార్చుకో లేరుకాని, మీరు దానిని మార్చేసుకోవచ్చు.

అంచేత ఈ వాస్తు విషయాలను మీరు జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

తూర్పు : తూర్పు వైపు నుంచి సూర్యుడు ఉదయిస్తాడు కదా!

సూర్యుడు 12 గంటలు వరకు కూడా సృజనాత్మకమైన శక్తి కలిగి ఉంటాడు.

పశ్చిమం : 12 గంటలు నుంచి పడమరకి వస్తోన్నంత వరకూ నెగెటివ్ పవర్, అంటే సంహారక శక్తి కలిగి ఉంటాడు.


అంచేత తూర్పు సృజనాత్మక శక్తి, పడమర ధ్వంసాత్మక శక్తి.

దక్షిణం : దక్షిణ అంటే ఏమిటి? ఇచ్చేదా, తీసుకునేదా? ఇచ్చేది కదా!

అంచేత దక్షిణం వైపు వెళ్తే ఏమవుతుంది?

ఇచ్చుకుంటూ ఉండాలి మీరు.

- అంచేత మీకు పేర్లు సవ్యంగా అర్థమైతే మీరు ఎవ్వరినీ ఏమీ అడగక్కర్లేదు. మన ఋషులు అంత గొప్పవాళ్ళు.




**ఉత్తరం :** ఉత్తరోత్తరా, భవిష్యత్తులో మిమ్మల్ని ఉచ్ఛస్థితిలోకి తీసుకువెళ్ళే దిశ ఇది.

❀ భవిష్యత్తులో మనల్ని ఉచ్ఛస్థితికి తీసుకుని వెళ్ళే వ్యక్తిని గురువు అంటాం కనుక, గురువు యొక్క పాదుకలు ఉత్తరదిశలో ఉంటాయి.

**పశ్చిమం :** ఇది నెగెటివ్, శనిగ్రహంగారి దిశ ఇది. శనైశ్చరాయనమః. స్థలప్రదక్షిణలలో చూస్తూవుంటాంకదా!

❀ అంచేత ఆ గ్రహాల యొక్క దిశ మీకు అర్థమయితే, ఆ గ్రహాలు మిమ్మల్ని ఏం చేస్తాయో, ఎలా చేస్తాయో మీకు అర్థమైపోతూవుంటుంది. అంచేత,

పశ్చిమం వైపువన్నీ కూడా నెగెటివ్.

తూర్పువైపువన్నీ కూడా పాజెటివ్.

ఉత్తరం వైపువన్నీ కూడా ఫ్యూచర్‌లో ఉపయోగపడతాయి మీకు.

దక్షిణం వైపు వదులుకోవాల్సినవి.

అంచేత మీరు వదిలేసుకోవాలి అను కునే వస్తువులన్నీ ఎటు వైపు పెట్టుకోవాలి?

దక్షిణం వైపు పెట్టుకోవాలి.

❀ భౌతికజగత్తులో ఉన్న ప్రతీ వస్తువూ కూడా నశ్వరమే. అంచేత భౌతిక జగత్తు లో మనం సంపాదించిన బరువులన్నీ ఎటు పెట్టుకోవాలి అంటే,
దక్షిణంవైపు కాని, పశ్చిమంవైపు కాని.

ఇంక తూర్పు వైపు సంపూర్ణ క్రియేటి విటీ. సృజనాత్మకత చోటులో ఉంది అని చెప్పుకున్నాం కదా.

***అంచేత ఈ సృజనాత్మకశక్తి ఉన్న వైపు ఎక్కువగా ఏం ఉండాలి?***

ఖాళీ ప్రదేశం ఉండాలి,
చోటు ఉండాలి.

❀ ఆ చోటు మీకు ఫ్యూచర్‌లో కూడా ఉప యోగపడాలి అంటే, ఈశాన్యం.

ఉత్తరం ఫ్యూచర్‌లో ఉపయోగపడేది.
తూర్పు తక్షణమే ఉపయోగపడేది.

ఈ రెండింటికి మధ్యన ఉండేది ఈశాన్యం అవుతుంది కనుక ఈశాన్యంలో ఖాళీ చోటు ఉంచుకోండి. ఈశాన్యంలో మీరు ఏమీ బరువులు అక్కడ పెట్టకండి.

***ఎంచేత?***

❀ చోటు లేకపోతే ఆలోచనలు రావు.

-- ఆలోచనలు రాకపోతే క్రియేటివిటీ ఉండదు.

-- క్రియేటివిటీ ఉండకపోతే మీ జీవితం లో మీరు అభివృద్ధి చెందరు.

❀ ఇది మీరు పెట్టుకునే టేబులుకి కూడా వర్తిస్తుంది.

ఈ నియమం ప్రతీ చతురస్రానికి వర్తిస్తుంది.

అర్థమయింది చెప్పండేంటి?

బరువులు ఎప్పుడూ కూడా నైరుతి వైపుకి పెడతాం.

***అంచేత గదిలో టేబుల్ ఎక్కడ వేయాలి?***

ఏలైతే గది నైరుతిలో వెయ్యండి.
టేబుల్ ఈశాన్యంలో బరువులు పెట్టం.
నైరుతి భాగంలో బరువులు పెట్టుకుంటాం.
దక్షిణ భాగంలో ఇంకొకళ్ళకి ఇచ్చేసేవన్నీ పెట్టుకుంటాం.

ఉత్తర దక్షిణాలంటూవుంటాం కదా! కాస్త జాగ్రత్తగా ఆ పదాలను ఉపయోగించు కుంటూ ఉంటే సరిపోతుంది. టేబుల్‌ని కూడా మీరు అలాగే ఉపయోగించుకోవాలి.

ప్రతీ చోటూ ఈ వాస్తును
ఉపయోగించుకోవాలి.

స్పేస్ను ఒక చోటేనా?

స్పేస్నుని అడుగు అడుగునా మీరు ఉపయోగించుకోవాలి.

ఉపయోగించుకోవటం ఎప్పుడైతే మానేశామో, ప్రతీదీ అడ్డంకులే.

"మేము ఏమి చేస్తోన్నా అడ్డంకులు వస్తున్నాయి!"

ఏం జరిగుంటుందో ఇప్పుడు మీరు చెప్పొచ్చుకదా! ఇంక మీరు వాస్తు ఎక్స్‌పర్ట్స్ అయిపోయారు.

పెళ్ళి చేయాలనుకుంటున్నాం. సంబంధాలు వస్తున్నాయి, తప్పిపోతున్నాయి. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాం. ఇంటర్వ్యూలకెళ్తున్నాం, క్లిక్ అవటం లేదు. మీ ఇంట్లో వాస్తులో ఏం జరిగివుంటే ఇవి జరగవు?

ఇక్కడ మీకు అర్థమయిందా, మళ్ళా గుర్తుంచుకోండి.

తూర్పు సృజనాత్మకము.

ఉత్తరం ప్యూచరు.

పశ్చిమం లయం. మీరు రెస్ట్ తీసుకోవాలంటే పశ్చిమంలో తీసుకోవాలి.

***పరిపూర్ణమైన లయం ఎక్కడ జరుగుతుంది?***

నైరుతిలో జరుగుతుంది.

- అంచేత బెడ్‌రూమ్ అక్కడ పెట్టుకుంటాం. పరిపూర్ణంగా మొత్తం అన్నీ లయం అయిపోతాయి.
- అన్నీ ఈశాన్యం నుంచి లేస్తాయి, నైరుతిలో లయం అయిపోతాయి.
- ఆగ్నేయం, మంట మండుతుంది. అంచేత ఇక్కడ మీకు సహజంగానే అర్థమవుతోంది కదా, అగ్ని భయం.
- దక్షిణంలో మీరు ఇవ్వాలనుకోవటం లేదు, కాని ఎవడో వచ్చి తీసుకుపోతాడు. దాన్ని ఏమంటాం మనం? దొంగతనం, చోరభయం.

అంచేత మీరు పుస్తకాలు చదవాలా ఏమిటి వాస్తుకి?

ఏ పుస్తకాలూ చదవక్కర్లేదు, బుర్ర ఉంటే చాలు. ఆ ప్రిన్సిపుల్ అర్థమైతే చాలు.

***మరి నైరుతిలో ఏం ప్రమాదం జరుగుతోంది?***

- మంచం మీద పడుకునే రోగాలు. అంతేగా, లయకారకుడు కదా! మంచం అక్కడ వేసుకుంటాం కదా!

***అంచేత ఏం వస్తాయి?***

రకరకాల రోగాలు, దీర్ఘకాల వ్యాధులు, అవంతా కూడా ఇక్కడకి వస్తాయి.

కొన్ని ఆనందకరమైన దీర్ఘవ్యాధులు ఉంటాయి, డయాబెటిస్ లాంటివి. ప్రతి గంటకి, గంటన్నరకి తినొచ్చు. అంచేత ఎక్కడో సమన్వయం కుదురుంటుంది పాపం వాళ్ళకి, శరీరాలలోనో, ఇళ్ళలోనో.

కానీ దాని గురించి మీరేం ఆలోచించకండి, అంత సీరియస్ డిసీజెస్ మనం ఇప్పుడు అనాలసిస్ చేయలేము.

సింపుల్ థింగ్స్ అర్థం చేసుకోండి.

ఉత్తరం ఫ్యూచర్. అంచేత అనుకోని లాభాలు మీకు కావాలి, ఇది చాలా మందికి అవసరం ఈ కాలంలో. పిల్లలకి పెళ్ళిళ్ళు కావాలి. ఉద్యోగాలు కావాలి కదా! ఏం చేస్తే వస్తుంది మనం ఇళ్ళల్లో?

మీరు ఇళ్ళు కూలగొట్టుకోవక్కర్లేదు, ఏమీ చేయక్కర్లేదు.

-- గదికి 4 దిశలు ఉంటాయి కదా, ఆ గదిని సవరించుకుంటే చాలు మీరు. లోపల కరెక్ట్‌గా ఉంటే చాలు.

బయట అసలు ఇలా ఉంటేనే మంచిది. బయట బాగా గ్లోరిఫైడ్‌గా ఉంటే మళ్ళా అనుమానాలొస్తాయి మనుష్యులకి.

**లోపల ఏం సంచేస్తే పిల్లలకి పెళ్ళిళ్ళు అయిపోవ టం, అవీ ఇవీ జరుగుతుంది?**

ఈశాన్యం ఖాళీగా ఉండాలి. ఆ బిట్ ఖాళీ చేసుకుని చూడండి ఏమౌతుందో!

కానీ ఈ ఈశాన్యం బిట్ గ్యారంటీగా ఖాళీగా ఉండదు.

**అన్నిటికంటే తమాషా ఏమిటంటే,**

చీపుర్లు, జోళ్ళు ఈశాన్యంలో పెడతాం.

అతి పవిత్రమైన ఈశాన్యంలో, అంతే గా సృజనాత్మకత అంటే. అక్కడ మనం ఏం తీసుకెళ్ళి పెడతాం? జోళ్ళు, చీపుర్లు.

నాకన్నీ బాధలే మాష్టారు!"

ఏం చేస్తాం! మాష్టారేం చేయలేరు. మీరు గ్యారంటీగా చేసుకోగలరు.

ప్రస్తుతానికి ఇక్కడ ఆపుతున్నాను, 15 నిమిషాలు అయిపోయింది, నెక్స్ట్ టాపిక్ చూద్దాం. కాని మళ్ళా మీరు డిస్కస్ చేసుకోండి, క్లాస్ అయిపోగానే లేచి వెళ్ళిపోకండి.

( ..............? )

సంపూర్ణ ప్రళయం వచ్చినప్పుడు. ఆ సంపూర్ణ ప్రళయం ఇప్పుడప్పుడే రాదది. ఏమో, ఎన్ని కోట్ల కోట్ల యుగాలకి వస్తుందో! యుగాలు మారిపోవాలి.

**ఎంచేతంటే,**

మనం పరిణామక్రమంలో సెంటర్ పాయింట్లో ఉన్నాం.

- అంచేత సంపూర్ణ ప్రళయం ఇప్పట్లో రాదు. వచ్చేవంతా ఖండ ప్రళయాలే.
- ఆ ఖండ ప్రళయాల్లో స్వంత ఖండ ప్రళయం ఏమిటంటే, "రాత్రి

మనం నిద్రపోయినప్పుడు ఈ సృష్టి అంతా మనకి లేదు. కాని బైటుంది, అన్నీ ఉన్నాయి, జరుగుతూ ఉంటాయి.

( ..............? )

అవును. అంతేగా, నైరుతి దిశలో లయం అవటం ఈజీ.

నువ్వు రాత్రి నిద్రపోయేటప్పుడు సృజనాత్మక శక్తి ఎక్కువగా చేసేసుకుని, నాలుగు కప్పులు టీ త్రాగేసి, జాగింగ్ చేసి పడుకున్నావనుకో, ఏమవుతుంది?

అంచేత నిద్ర పట్టాలి అంటే, ప్రకృతి లో సహజంగా లయమైపోయే పాయింట్‌లో ఉన్నావనుకో, సహజంగానే నిద్రపడుతుంది.

**( నైరుతిలో పడుకుంటే రోగాలు వస్తాయికదా? )**

ఆ, కరెక్ట్, వస్తాయి. ఎప్పుడు? ఆ దిశను కరెక్ట్‌గా ఉపయోగించుకోకపోతే.

ప్రొద్దున్న సూర్యుడు ఉన్నప్పుడు నిద్ర పొయావనుకో, అక్కడ పడుకోకూడదు. అక్కడే కాదు, ఎక్కడా పడుకోకూడదు.

శ్రీ రాత్రి పూట, సూర్యాస్తమయం తరవాత మాత్రమే ఆ నైరుతి బిందువును ఉపయోగించుకోవాలి.

**( నైరుతిలో బరువులు పెట్టుకోవాచ్చా .........? )**

అవును. బరువులు పెట్టుకోవచ్చు. మంచాలు, ఎత్తులు, అల్మారాలులాంటివి అన్నీ అక్కడే నైరుతి కార్నర్‌లోనే ఉండాలి. ఫేసింగ్ ఎదర్ ఈస్ట్ అర్ నార్త్.

- నైరుతిలో అవి తూర్పు ముఖంగా ఉంటే సృజనాత్మకత పెరుగుతుంది.
- ఉత్తర ముఖంగా ఉంటే ఐశ్వర్యాలు పెరుగుతాయి.

అంచేత ఏం కావాలో దాన్ని బట్టి మీరు బీరువాను మార్చుకోవాలి.

**తెలివైన వాళ్ళు ఏం చేస్తారు?**

రెండు వైపులా ఉండేలా పెడతారు.

**( ఆధ్యాత్మికతకు ఉపయోగపడే దిశ ఏమిటి? )**

ఆధ్యాత్మికతకు ఈశాన్యం. ఈశాన్యం లో అందుకే ఖాళీ ఉంచుతాంకదా!

పడుకోవటం నైరుతిలోనే. స్పిరిట్యువల్ యాంగిల్‌లోనే చెప్తున్నాను ఇదంతా. మన శరీరం సుఖంగా ఉంటేనే కదా ఏ సాధనైనా చేయగలం. అంచేత పడుకోవటం నైరుతిలోనే కరెక్ట్. శరీరాన్ని మీరు లయం చేసేసుకోవాలి.

- శరీరం ఎప్పుడైతే లయమైపోతుందో, ఇంకా ఇంకా మిగతా సాధనలు వచ్చినప్పుడు వాస్తుని ఉపయోగించి సూక్ష్మ శరీరాన్ని బయటకి తీయటం ఎలాగో నేర్చుకోవచ్చు మనం.
- కానీ ఇప్పుడు చెప్పేస్తే వాడు వెళ్ళకూడని చోటుకి పోతుంది వాడి ఆత్మ. వీడి కంట్రోల్‌లో ఉండదుగా అది.
- వీడి కోరికలెలా ఉన్నాయో అలాంటి చోటుకే వెళ్తుంది కనుక ఆ ట్రిక్స్ చెప్పరు. ట్రిక్స్ చెప్తే అన్నీ ఈజీయే.
- ఇప్పుడు వద్దులేండి. అటు వైపు వెళ్తే చాలా ప్రమాదాలు వస్తాయి.

**(ప్రతి గదిని విడి విడిగా సెట్ చేసుకోవాలా....?)**

❖ ఔను. ఏ గదికి ఆ గది సెట్ చేసుకోవాలి. ఆ గదిలో ఉన్నంత వరకు మీరు పెర్ఫెక్ట్‌గా ఉంటారు.

**(వాస్తుప్రభావం ఇంట్లో ఉండేవాళ్ళకా లేక ఇంటి ఓనర్‌కా ..........?)**

ఇంట్లో ఉండేవాళ్ళకే.

ఇంటి ఓనర్‌కి ఏం అవదు.

చాలామంది అడుగుతారు, "ఇంటి ఓనర్‌కి కదాండి!" అని.

సైకిల్ ఓనర్ నీకు సైకిలిచ్చాడు, సైకిల్‌కి బ్రేకులు లేవు. ఎవరికి ఎఫెక్ట్ ఇస్తుంది? ఓనర్‌కి ఎఫెక్ట్ ఇస్తుందా, నీకు ఎఫెక్ట్ ఇస్తుందా?

ఎంత చెప్పినా, అసలు కామన్ సెన్సు లేదు!

ఎవరెక్కడ ఉన్నట్లయితే, అవి ఏం లేవక్కడ. యూ నీడ్ నాట్ ఆస్క్.

**(ధ్యానానికి ఎటు తిరిగి కూర్చోవాలి ...........?)**

ఐదర్ ఫేస్ ఈస్ట్ ఆర్ నార్త్. సాయంత్రం సంధ్యావందనంలో తప్ప. సాయంత్రం సంధ్యావందనం మాత్రం ఎక్సెప్షను, పశ్చిమ దిశలో ఉంటుంది.

**(నైరుతి ఖాళీగా ఉంటే ప్రమాదమా.......?)**

ప్రమాదమేగా! ఖాళీ అంతా సృజనాత్మకమే. అప్పుడు నైరుతి నుంచి కూడా సృజనాత్మకమైన శక్తులు బయలుదేరతాయి.

**(పడుకునేటప్పుడు తల దక్షిణం వైపు ఉంచాలా?)**

అవును, దక్షిణం వైపు బెస్ట్.

ఎంచేత? మీరు సౌత్ వైపు బరువు ఎక్కువ పెట్టాలికదా! మన శరీరంలో బరువైన భాగం ఏది? శిరస్సు.

అంచేత అంతా వాస్తే. ఎక్కడ చెప్పినా పాపం ఋషులు వాళ్ళు చెప్పిన ప్రిన్సిపుల్స్ లోంచి ఎక్కడా డీవియేట్ కారు. డీవియేట్ అవదు కూడా!

సైన్సు ఎలా డీవియేట్ అవుతుంది?

ఉత్తరం వైపు వద్దనేది కూడా అందుకే.

❖ తల ఉత్తరం వైపు పెట్టారనుకోండి, మరి బరువు ఎక్కువ పెట్టేశాంగా!

-- భవిష్యత్తు ఛిన్నం అయిపోతుంది

❖ అలాగే తూర్పు వైపు తల పెట్టుకున్నా రనుకోండి, పాజిటివ్ థాట్స్ రావచ్చు. కానీ ఆ పాజిటివ్ థాట్స్‌ని యుటిలైజ్ చేసుకునే క్రియాత్మకత లేకపోవచ్చు.

❖ అంచేత దక్షిణం వైపు కాని, పడమర వైపు కాని తల పెట్టుకుని పడుకోవటం శ్రేయస్కరం.

**(బిల్డింగ్ మొత్తానికి కలిపి చూడాలా ..........?)**

వద్దొద్దు. ఏ గదికి ఆ గది. నాలుగు గోడలు రాగానే ఒక యూనిట్ అది. గోడలు రాగానే వాస్తు ఎఫెక్ట్ మారిపోతుంది.

అందుకే ఇల్లు కట్టుకునేటప్పుడు పాటించాల్సిన మొట్టమొదటి నియమం ఏమిటంటే,

-- <u>ప్రహరీ గోడ కట్టేసుకోవాలి ముందు.</u>

కాంపౌండ్ వాల్ కట్టుకోకుండా అన్నీ చేస్తారు, ఇంక అంతే! అందుకే నేను చెప్పానుకదా, ఈ వాస్తు పండితుల జోలికి నేను వెళ్ళటం లేదు.

అంచేత ఏ రూమ్‌కి ఆ రూమే కరెక్ట్. ఏ శరీరం ఆ శరీరమేగా! ప్రక్క ప్రక్కనే కూర్చోవచ్చు దానికేముంది? ఈజీ కూడా. కాని టోటల్ హౌస్‌లో చూశారనుకోండి, టోటల్ హౌస టోటాలిటీలో చూస్తాం. కానీ అంత అవస్థ పడక్కర్లేదు ప్రస్తుతం.

**( దేవుడి విగ్రహాలు, ఫోటోలు ఈశాన్యంలో పెట్టుకోవచ్చా ...........? )**

ఆ శూన్యమే భగవత్ స్వరూపం.

విగ్రహాలు అవీ పెడితే బరువు ఎక్కువైపోతుంది. అందుకే దేవుడి మహిమేం ఉండదు. అంచేత ఈశాన్యంలో అవి పెట్టకూడదు.

**(పూజగది ఈశాన్యంలో ఉండాలంటారు కదా!)**
**దేవాలయంలో ఎలా పెడుతున్నాం?**

దేవాలయం చూస్తే అర్థమైపోతుంది కదా! దేవాలయంలో దేవుడ్ని పడమర పెడుతున్నాం, తూర్పు నుంచి నువ్వు వస్తున్నావు. దేవాలయాల్లో కూడా తూర్పు, ఈశాన్యం పూర్తిగా ఖాళీగా ఉంటుంది.

**( ...........? )**

❀ వాయవ్యంలో పడుకుంటే చికాకులు ఇంకా ఎక్కువవుతాయి.

-- హెడేక్స్ వస్తాయి. వాయువు, వాయు దోషాలు అంటాంకదా!

మీరు ఆలోచించుకోండి.
మీ అంతట మీకే తడతాయి.
డిస్కస్ చేసుకోమనేది అందుకే.

***ఒకటి గుర్తుంచుకోండి,***

నైరుతిలో బరువులన్నీ వేసేసి, అక్కడ నుంచి తగ్గించుకుంటూ పోతాం. ఈశాన్యంలో ఏమీ ఉండకూడదు. ఎంత ఖాళీగా ఉంచగలిగితే అంత మంచిది. ఆ శూన్యం!

మన శరీరంలో ఈ స్థితిని మిమ్మల్ని ఎక్కడ చూడమంటున్నాం?

మన శరీరంలో ఈశాన్యం ఆజ్ఞా చక్రం దగ్గర వస్తుంది. అక్కడే ఖాళీ ప్రదేశం కూడా ఉంది. కాని దానికి తరవాత వెళ్దాం. శరీరం వాస్తు కొంచెం కన్ఫ్యూజ్ అవుతారు.

❀ ఈ సమర్థ సద్గురు స్పర్శ విధానము ద్వారా ఏం చేద్దామనుకుంటున్నాం?

-- ముందు స్వర్గావతరణ. స్వర్గావతరణ అంటే సుఖంగా జీవించటం అని కూడా ఒక అర్థం ఉందికదా!

❀ సుఖంగా జీవించటానికి కావలసిన చిట్కాలు మనకు వాస్తులో దొరుకుతున్నాయి. అందుకని వాస్తు ఉపయోగించుకుంటున్నాం.

శ్రీ సుఖమయ జీవితం కావాలంటే మీరు దాన్ని ఉపయోగించుకోవలసిందే.

-- అలా ఉపయోగించుకోకపోతే వచ్చే ఫలితాలు ఎలా ఉంటాయో నేను అనేక ఉదాహరణలు ఇచ్చానుకదా!

మీరు నమ్మినా నమ్మకపోయినా
వాస్తు అనేది ఒక సైన్స్

అనేకసార్లు నేను రోడ్డుమీద నడుస్తూ చాలామందికి చూపించాను, చాలా ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్, అవీ కన్‌స్ట్రక్షన్ అవుతూ ఆగిపోతాయి. మీరు చూడండి,

కచ్చితంగా వాయువ్యం మూసేసి
ఉంటుంది.

నా స్నేహితులకి నేను ఎన్నిసార్లు చూపించానో! ఈ మధ్య కూడా సదానంద మూర్తిగారికి చూపించాను. అలా వెళ్తూ ఉంటే అక్కడేదో అపార్ట్‌మెంట్ ఆగిపోయింది. సిమెంట్ బస్తాలు అవీ పెట్టటానికి స్టోర్ రూమ్ వాయువ్యంలో కట్టుకున్నాడు మహానుభావుడు.

శ్రీ వాయువ్యంలో బరువు పడేస్తే చాలా కష్టం మీద ఆ పనులు జరుగుతాయి.

-- అంటే మీ గొంతుకను ఎవరో పిసికేసినట్టే.

అంచేత ఏం జరుగుతోందో నువ్వు చూసుకో! ఇప్పుడు నేను చెప్పాను కదా, మీరు చూసుకోండి ఏం జరుగుతున్నాయో.

"కానీ వాస్తు పాటించటం వల్ల మేం కోటీశ్వరులం అయిపోతామా?"

శ్రీ కోటీశ్వరుల గురించి నేను మాట్లాడటం లేదు.

-- సుఖం గురించి మాట్లాడుతున్నాను,

-- మానసిక శాంతి గురించి మాట్లాడుతున్నాను.

మానసిక అశాంతులు ఉండవు. గ్యారంటీ అది. సమస్యలు ఉండవు.

దాని తరవాత మీరు ఈ తూర్పు ఈశాన్యాన్ని కాని, ఉత్తర ఈశాన్యాన్ని కాని ఉపయోగించుకునే విధానం నేర్చుకోగలిగితే అదే లేస్తుంది.

కానీ అది మొదటి క్లాస్‌లోనే ఎక్కడ చెప్పేది? మీరు రెగ్యులర్‌గా వచ్చినప్పుడు చూద్దాం. చెప్పేటప్పుడు ఈ చిట్కాలు బాగానే ఉన్నాయి. బట్టీ కొట్టేటప్పుడు మీకు ప్రాబ్లమ్ వస్తుంది. అంచేత వీటిని జాగ్రత్తగా అవగాహన చేసుకోండి.

స్వస్తి.

✲❁✲


# ఆస్ట్రాలజీ

(12.9.99 మరియు 19.9.99 న ఇచ్చిన ఉపన్యాసములు)

## రాశుల యొక్క అధిపతుల పేర్లు

| | | |
|---|---|---|
| మేషము, వృశ్చికము | 1, 8 | కుజుడు |
| వృషభము, తుల | 2, 7 | శుక్రుడు |
| మిధునము, కన్య | 3, 6 | బుధుడు |
| కర్కాటకము | 4 | చంద్రుడు |
| సింహము | 5 | సూర్యుడు |
| మీనము, ధనస్సు | 12, 9 | గురుడు |
| కుంభము, మకరము | 11, 10 | శని |

## జాతకచక్రం నమూనా



## 12.9.99 న అస్ట్రాలజీపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

✡ వాస్తు, అస్ట్రాలజీ ఇవన్నీ ఇంటర్ లింకుడే. ఇది కూడా చోటు మీదే ఆధారపడి ఉంది.

ఋచో అక్షరే పరమేవ్యోమన్
యస్మిన్దేవా అధివిశ్వే నిషేదుః
యస్తన్నవేద కిం ఋచాకరిష్యతి
య ఇత్తద్విదుః త ఇమే సమాసతే

✾ ఎవరికైతే ఈ పరమేవ్యోమన్ యొక్క రహస్యాలు అర్థమయ్యాయో,

-- సమస్త దేవతా శక్తులు వాడికి ఉపయోగపడతాయి.

"నేను ఉపయోగించుకోలేకపోతున్నాను!"

కిం ఋచాకరిష్యతి - నన్నేం చేయమంటావ్ అంటుంది ఆ ఋక్కు. "నీకు ఉపయోగించుకోవటం చేతకావటం లేదు. నన్నేం చేయమంటావ్?"

కంప్యూటర్ టెక్నాలజీ డెవలప్ అయ్యాక ఇది చాలా బాగా అర్థమవుతోంది. అన్నీ ఉన్నాయి అక్కడే. తెలుసున్నవాడు భలే ఉపయోగించుకుంటాడు. చేతకానివాడు?

కిం ఋచాకరిష్యతి, ఏం చేస్తుందా కంప్యూటరు? నాలో బీజరూపంలో ఉంది బాబూ అంటుంది అంతే.

**ఈ జ్యోతిశ్శాస్త్రంలో ఏముటుంది?**

పన్నెండు రాశులు.

రాశులు అంటే కుప్పలు ఉన్నాయి.

✡ ఈ 12 కుప్పలు యొక్క అవగాహన ఉన్నటువంటి ఋషులు వ్యక్తి యొక్క భవితవ్యతను ఏదు ఇది అవుతాడు అని చాలా స్పష్టంగా చెప్పగలిగేవాళ్ళు.

-- వ్యక్తుల యొక్క భవితవ్యతనే కాదు, దేశము యొక్క భవితవ్యతను కూడా చెప్పేసేవారు.

**ఇప్పుడు కూడా అదే చెప్తున్నారు,**

✡ 2000 సంవత్సరం వచ్చే సరికి ఇప్పుడు ఉన్న ఎడ్యుకేషన్ సిస్టమ్ ఉండదు.

ఇప్పుడు మనం చదువుకుంటున్న ఈ ఎడ్యుకేషన్ ఇంపార్టెంట్ అయిపోతుంది.

ఇప్పుడు ఇలా కూర్చుని చదువుతున్నాం, అప్పుడు ఫీజులిచ్చి, డొనేషన్స్ కట్టి చదువుతారు. ఇప్పుడు ఇంజనీరింగుకి డొనేషన్స్ కట్టటంలేదా? అలాగ ఈ యూనివర్సిటీసలో మీరు చేరటానికి డొనేషన్స్ అవి ఇవ్వాల్సి వస్తుంది.

✾ మరి డొనేషన్స్ ఇచ్చి చదువుకుంటారో, లేదా ఇప్పుడే చదివేసుకుని,

**ఇంకొక లాభం ఉంది,**

టీచర్‌గా అవుతారో! చెప్పటానికి ఇక్కడ ఎవరో ఉండాలిగా!

ఇక్కడ ఇన్ని రకాలైన సంస్థలు పెట్టి ఈ విద్యను బోధించటంలో అంతరార్థం అది. రేపు వస్తుందది. తెలివైనవాడు అది అర్థం చేసుకోగలగాలి.

**ఇదంతా ఎందుకు చెప్తున్నాను,**

రేపు రాబోయేటటువంటి హౌస్ (రాశి) కి ఒక విశేషమైన పేరు ఉంది,

కుంభయుగము రాబోవుచున్నది.

✡ మీనయుగము నుంచి ఈ కుంభ యుగము వైపు మనము ప్రయాణము చేయుచున్నాము.

-- రాబోయే నూతన యుగము యొక్క లక్షణాలన్నీ కూడా కుంభయుగపు లక్షణాలే.

కానీ దీని గురించి మనం చర్చించుకునే ముందు ఒక్కసారి ఆ 12 రాశుల పేర్లు మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

1. మేషము. 2. వృషభము
3. మిధునము 4. కర్కాటకము
5. సింహము 6. కన్య
7. తుల. 8. వృశ్చికము
9. ధనస్సు 10. మకరము
11. కుంభము 12. మీనము

వాటి యొక్క అధిపతుల పేర్లు కూడా వ్రాసేసుకోండి.

| | | |
|---|---|---|
| మేషము, వృశ్చికము | 1, 8 | కుజుడు |
| వృషభము, తుల | 2, 7 | శుక్రుడు |
| మిధునము, కన్య | 3, 6 | బుధుడు |
| కర్కాటకము | 4 | చంద్రుడు |
| సింహము | 5 | సూర్యుడు |
| మీనము, ధనస్సు | 12, 9 | గురుడు |
| కుంభము, మకరము | 11, 10 | శని |

కర్కాటక రాశికి చంద్రుడు, సింహరాశికి సూర్యుడు అధిపతులు.

మిగతావంతా జంట జంటగా వస్తున్నాయి.

కుంభరాశి, శనిగారి ప్రభావంలో పడ్డాం ఇప్పుడు.

**ఏం చేస్తాడు శని?**

- శని ఏ విధమైన పక్షపాతము లేకుండా నిర్ణయానికి రాగలుగుతాడు.

  అంచేత శని ఉచ్ఛలో ఉంటే తప్ప వాడు న్యాయాధికారి అవలేడు.

ఈ జడ్జెస్, పోలీస్ ఆఫీసర్స్, ఎవరెవరిలో దండనాధికారం ఉందో, వాళ్ళు శని యొక్క కరెక్ట్ ప్లేస్‌మెంట్ లేకపోతే కరెక్ట్ నిర్ణయాలు తీసుకోలేరు.

**అంచేత ఉద్యోగాలు లేవి ఇవ్వాలనుకున్నప్పుడు దేన్ని చూసి ఇవ్వాలి?**

- నీ క్వాలిఫికేషన్స్ చూసి కాదు, నీ జాతక చక్రాన్ని చూసి ఇవ్వాలి.

  ఆ రోజులు రాబోతున్నాయి.


  కరెక్ట్‌గా మీరు ఉండాలి అంటే, ఇంకొక దారి లేదు.

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
తత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

ఈ అఖండమైనటువంటి కాలంలో, ఈ గ్రహస్థితుల యొక్క విస్ఫోటాజ్ఞయా, ఫలానా రోజు ఈ జాతకచక్రము కలిగిన వాడ్ని నేను అని చెప్పుకునే రోజు రావాలి.

- ఆ జాతకం యొక్క ఎఫెక్ట్ ఈ రోజు మన శరీరంలో, మన ఇంటిలో, మన కుటుంబంలో, మనం ఉద్యోగం చేసే స్థలంలో ఎలాగ ఉంటుంది? దాన్ని మనం పూర్తిగా విస్మరించాం.

మన ఇండివిడ్యువల్ జాతకాన్ని, దాని ప్రభావాన్ని మనం డిస్కస్ చేసే ముందు ఈ జాతక చక్రం యొక్క షేప్ వేసుకుని ఆపేద్దాం ఇవాళ్టికి. కానీ ఈ యాంగిల్లో అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి.



వాస్తుకి సంబంధించినట్టే పన్నెండు స్క్వేర్‌లు గీస్తాం. తరవాత ఇదే వాస్తుకి కూడా ఉపయోగపడుతుంది మనకి. అంచేత అన్ని విద్యలూ ఒకదానితో ఒకటి ఇంటర్‌లింకుడే. పేర్లు మార్చి డ్రెస్ మారుస్తున్నాం అంతే.

రాశిచక్రాన్ని 360 డిగ్రీల ఒక వృత్తం అనుకుంటే, అది జీరో నుంచి స్టార్టవుతుంది, ఒక వృత్తం ఏర్పడింది, 360వ డిగ్రీ వద్ద కలిసి పోయింది. ప్రతీ రాశి కూడా 30, 30 డిగ్రీలు.

ఇది గుర్తుంచుకుని ఈ వారం రోజులు దీన్ని బాగా కంఠతా పట్టండి. రాశుల్ని ఈ డిగ్రీస్‌తో పాటు మీరు చెప్పగలగాలి. అప్పుడు కాని అనేక గ్రహాల మధ్య ఉన్న యాస్పెక్ట్స్, ఒక గ్రహము ఒక గ్రహము పరస్పరం ఎలాగ చూసుకుంటున్నాయి అనే దృష్టికోణాలు మీరు కరెక్ట్‌గా పట్టుకోలేరు.

0° నుంచి 30° మేషము
30° నుంచి 60° వృషభము
60° నుంచి 90° మిధునము
90° నుంచి 120° కర్కాటకము

- రాముడు యొక్క తత్వము కర్కాటక రాశిలో విపరీతంగా ఉంటుంది.
- -- రామా కాన్షస్‌నెస్, రామా చేతనత్వానికి కర్కాటకరాశి చాలా ఇంపార్టెంట్.
- -- అలాగే కృష్ణ చేతనత్వానికి వృషభరాశి.

120° నుంచి 150° సింహము
150° నుంచి 180° కన్య

- కన్యారాశి హాస్పిటల్స్. రోగ నివారణా కోణము.
- శ్రీ అంచేత మనం కోణాలను కరెక్ట్‌గా సవరించుకోగలిగితే, దృష్టికోణాన్ని కరెక్ట్‌గా సవరించుకోగలిగితే, రోగాలు తక్షణమే నయం అయిపోతాయి.

ఆస్ట్రాలజీని మనం దాని గురించి ఉపయోగిస్తాం. అంతే తప్ప అక్కడ ఏమౌతుంది, నా ఉద్యోగంలో ఎలాంటి మార్పులు అవుతుంది అనేవాటికి అసలు ఋషులు ఉపయోగించరు.

ఋషులకి అవంతా ఎందుకు? వాళ్ళు ఏమనుకుంటే అవి జరిగిపోతాయి. దానికి మళ్ళా వాళ్ళు ఆలోచించుకోవాలా? కానీ దృష్టికోణం వాళ్ళకి కూడా ఇంపార్టెంటే.

రోగనివారణా దృష్టి కన్యారాశి. మనం చెప్పే వేదిక్ స్వాస్థ్య పరిరక్షణ, ఆయుర్వేదానికి ఇది చాలా ఇంపార్టెంట్.

60° నుంచి 90° మిధునము
180° నుంచి 210° తుల
210° నుంచి 240° వృశ్చికము
240° నుంచి 270° ధనస్సు
270° నుంచి 300° మకరము

300° నుంచి 330° కుంభము

330° నుంచి 360° మీనము

**ఇంకేమిటి ఇప్పుడు మనం చెప్పకున్నది?**

- 2000 నుంచి కొన్ని వేల సంవత్సరాల వరకూ యాక్టివ్‌గా ఉండే పోర్షన్ కుంభ రాశి.
- ఆ కుంభరాశిలోకి మనం ప్రవేశించటానికి ఇప్పుడు యుగ సంధిలో ఉన్నాం.

**అంటే ఏమిటి?**

మీనము, కుంభానికి మధ్య ఎక్కడో ఉన్నాం మనం.

- మెల్లిమెల్లిగా ఈ నూతన యుగావతరణ యొక్క కిరణాలు ఈ విధమైన మార్పులు, ఈ విధమైన ఎడ్యుకేషన్స్‌కి కారణం అవుతుంది.

( ........? )

సవ్యము, అపసవ్యము అని రెండు మార్గాలు ఉన్నాయి. ఆ మార్గాలు ఏమిటి ఎలాగ అన్నది తరవాత తరవాత జ్యోతిశ్శాస్త్రంలో మీకే అర్థం అవుతాయి. మనం ఉపయోగించుకునేదాన్ని బట్టి.

కాలేజీకి వెళ్తోన్నప్పుడు ఒక దార్లో వెళతాం. కాలేజీ నుంచి ఇంటికి వచ్చేటప్పుడు అదే దారిలో విపరీత దిశలో వస్తాం. ఒక సారి మనం సవ్యదిశలో వెళుతూ వుంటాం, ఇంకొక సారి అపసవ్యదిశలో వెళతాం.

అంచేత సవ్యం, అపసవ్యం అంటే తప్పు, ఒప్పు అనుకోకండి. రెండు దార్లు మీరు ఉపయోగించుకోవలసిందే. ఇంట్లోకి వచ్చేటప్పుడు ఒక మార్గంలోంచి వస్తారు. బయటకు వచ్చేటప్పుడు అదే గుమ్మంలోంచి వస్తారు. కానీ డైరెక్షన్స్ మారాయి.

- ప్రపంచం అంతా అపసవ్య దిశ (360° - 0°) లో వెళుతూ ఉంటుంది.
- -- వ్యక్తి సవ్యదిశ (0° - 360°) లో వెళుతూ ఉంటాడు.

కానీ అది ఎలా వెళుతుంది, ఎందుకు వెళుతుంది అన్నది మెల్లిమెల్లిగా అర్థం చేసుకుందాం. ప్రస్తుతానికి మాత్రము మీనరాశి నుంచి కుంభయుగానికి ప్రపంచం వెళుతోంది. ఏ జాతకచక్రం ప్రకారంలో అంటే, ఈ జాతకచక్రం ప్రకారము.

దాంట్లో పన్నెండు గ్రూప్స్ ఉన్నాయి. ఆ పన్నెండు గ్రూప్స్ అవీ ఏమిటో నెక్స్ట్ క్లాస్‌లో చూసుకుందాం.

స్వస్తి.

## 19.9.99 న ఆస్ట్రాలజీపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

జ్యోతిషంలో మనం పన్నెండు రాశుల గురించి చదువు కున్నాం కదా! ఈ రాశులు పాజటివ్ రాశులు, నెగెటివ్ రాశులు అని రెండు రకాలుగా డివైడ్ అయివుంటాయి.

| పాజటివ్<br>గివింగ్<br>పురుష రాశులు | నెగెటివ్<br>రిసీవింగ్<br>స్త్రీ రాశులు |
|---|---|
| 1. మేషము. | 2. వృషభము |
| 3. మిధునము | 4. కర్కాటకము |
| 5. సింహము | 6. కన్య |
| 7. తుల. | 8. వృశ్చికము |
| 9. ధనస్సు | 10. మకరము |
| 11. కుంభము | 12. మీనము |

రాశుల పేర్లు మీరు కంఠతా పట్టి ఉంటారు అని అనుకుంటున్నాను. మరి మీరు కంఠతా పట్టి ఉండకపోతే ఇది గ్రీక్ అండ్ లాటినే, ఇంక నేనేం చెయలేను. ఇంక మిగతా క్లాసులు అన్నీ ఇలాగే ఉంటాయి. అంచేత దీని మీద ఇంట్రస్ట్ లేదు, కంఠతా పట్టలేను అనేవాళ్ళు ఈ క్లాస్ వదిలేసుకోండి.

పాజటివ్ రాశులు, నెగెటివ్ రాశులు అంటే ఏమిటో అర్థం చేసుకోండి. పాజటివ్ రాశులంటే ఇచ్చేవి (మేషము మొ॥). నెగెటివ్ రాశులంటే తీసుకునేవి (వృషభము మొ॥).

✡ పాజటివ్, నెగెటివ్ అంటే మీకు తప్పు అర్థాలు వచ్చేస్తాయి. మీకు నచ్చదు.

-- జ్యోతిశాస్త్రంలో ఇచ్చే రాశులు కొన్ని ఉన్నాయి, స్వీకరించే రాశులు కొన్ని ఉన్నాయి. దానినే ఇంకాస్త సీరియస్ గా చెప్పాలంటే, పురుషరాశులు, స్త్రీరాశులు. గివింగ్, రిసీవింగ్.

ఈ తేడా గుర్తుంచుకోండి.

అంచేత మేషరాశి వాడు ఒకడున్నాడు. వాడి దగ్గర ఏదో పని చేయించుకోవాలి. మీది పురుషరాశి. మీ పని అవుతుందా వాడి దగ్గరకు వెళితే? అవదు.

అంచేత ఎవర్ని పంపించాలి?

అది చూసుకోండి.

ఈ సంధి ప్రయత్నాలు ఇలాంటివి చేస్తూ ఉంటారుకదా! కృష్ణుడుతో వచ్చిన గందరగోళం అదే. కృష్ణుడ్ని పంపించారు అనవసరంగా. కృష్ణుడి తత్వం, వృషభరాశి తత్వం ఏమిటి? రిసీవింగ్.

**కృష్ణుడు ఏం చేయగలడు?**

నువ్వు ఏం ఇచ్చినా మొత్తం తీసేసుకుంటాడు.

**అంచేత ఏం చేయమంటాడు?**

*సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ*
*అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః*
(భ.గీ. 18-66)

సమస్త ధర్మములను విడిచిపెట్టి నన్నొక్కని మాత్రము శరణుపొందుము నేను సమస్త పాపముల నుండియు నిన్ను విముక్తునిగ జేసెదను

పాపం ఆయన స్వభావం అది.

దానికి ఆయనేం చేస్తాడు?

నువ్వు ఇచ్చేయ్!

నువ్వు ఎంత ఇచ్చేస్తే అంత పుచ్చుకుంటాడు.

ఆ స్వభావం యొక్క పరాకాష్ట సంగతి నేను చెప్తున్నాను. నెగెటివ్‌గా చెప్పటం లేదు నేను.

కానీ ఈ పాయింట్స్ అర్థం చేసుకోండి. అంతకంటే ఇక్కడ డీటైల్స్ ఏం చెప్పక్కర్లేదు మనకి.

ఇవి కాకుండా రాశులకి ఇంకొక విభజన ఉంది. అది స్థిర, చర, ద్వి స్వభావ.

ఇక్కడ కరెక్ట్‌గా చెప్తున్నానో లేదో నాకు అనుమానమే. కొంచెం వాటిని మీరు వెరిఫై చేసుకోండి.

| స్థిర | చర | ద్వి స్వభావ |
|---|---|---|
| 1. మేషము | 2. వృషభము | 3. మిథునము |
| 4. కర్కాటకము | 5. సింహము | 6. కన్య |
| 7. తుల | 8. వృశ్చికము | 9. ధనస్సు |
| 10. మకరము | 11. కుంభము | 12. మీనము |

ఈ స్వభావాలు గురించి కొంచెం అవగాహన చేసుకోండి.

మేషము, కర్కాటకము, తుల, మకరము

- స్థిరమైన భావాలు కలిగి ఉంటాయి. ఒకసారి వాళ్ళు ఒకళ్ళను నమ్మేస్తే ఇంక వాళ్ళ గురించి మీరు ఏమైనా చెప్పండి, వినరు.

అంచేత మీరు ఒకరి గురించి ఇంకొకళ్ళకి చెప్పే ముందు వాడు ఏ రాశి వాడో చూసుకోండి. స్థిర స్వభావం కలిగిన రాశి వాడుండి, వాడికి నచ్చిన వాడి మీద మీరు ఏదైనా చెప్పారనుకోండి, మీరు అవుట్. నమ్మడు మిమ్మల్ని.

శ్రీ కానీ ఈ రాశుల బట్టే మీరు వెళ్ళిపోతే చాలా ప్రమాదాల్లో పడిపోతారు.

-- జ్యోతిశ్శాస్త్రంలో అక్కడ ఇంకా చాలా ఉన్నాయి.

చర రాశులు అంటే పేరే చెప్తోంది కదా, అస్థిరమైనటువంటి భావాలు.

దీన్ని బట్టి మీరు మనస్తత్వాన్ని విశ్లేషణ చేసుకోవచ్చు.

☺ స్థిర రాశులలో పుట్టిన వాళ్ళందరికీ కూడా ఫిక్స్‌డ్ ఐడియాస్ ఉంటాయి.

-- అంచేత మేము ఇది చేస్తాము అని వాళ్ళు అనేశాక, మనం వాళ్ళ మీద భారాన్ని మొత్తం పడేసేయొచ్చు.

☹ చరరాశుల వాళ్ళ మీదో?

అస్సలు నమ్మకూడదు. ప్రశ్నే లేదసలు వాళ్ళ జోలికి వెళ్ళకండి మీరు.

అంటే వాళ్ళు చెప్పింది మీరు నమ్మకండని. వెళ్ళండి, పనులు చేసుకోవచ్చు. ఎంచేత? అస్థిరమైన స్వభావం వాళ్ళది.

😐 మరి ద్విస్వభావం ఉంది. వాళ్ళతో?

-- మరి మనకు తెలీదది. టైమ్ బట్టి, మన అదృష్టం బట్టి ఉంటుంది.

-- మన అదృష్టం బావుంటే ఓ.కె. మన అదృష్టం బాగా లేదనుకోండి, వేరేలా ఉంటుంది.

అంత వరకూ చాలు ఇవాళ్టికి. ఇంకా క్లియర్‌గా రాలేదు మీకు.

మీరు చాలా ఫాస్ట్‌గా ఈ రాశులు, రాశుల యొక్క అధిపతులు చాలా జాగ్రత్తగా కంఠతా పడితే తప్ప ఇంక జ్యోతిశ్శాస్త్రం యొక్క క్లాసులు అర్థంకావు.

నెక్స్‌ట్ క్లాసులో ఇవంతా థరోగా ఉన్న వాళ్ళనే ఉండనిస్తాను. లేకపోతే నాకు సైన్స్ స్టూడెంట్స్‌కి చెప్పే అలవాటు, "దయచేసి బయటికి వెళ్ళిపొండి!"

వాస్తులో మీకు దిశలు అవీ చాలా కరెక్ట్‌గా గుర్తుండాలి, చెప్పిన విషయాలు గుర్తుండాలి. ఉత్తినే కబుర్లు వింటాం అంటే ఈ క్లాసులకి రావద్దు.

(.........!)

ఆ ప్రశ్న అడిగిన టైమే వాడి లగ్నం. క్వశ్చన్ వచ్చింది కదా వాడికి. అక్కడ్నుంచి కాలిక్యులేట్ చేసెయ్యవచ్చు. ఈ క్షణము నుండి నా ఫ్యూచర్ ఎలా ఉంటుంది అని వాడు అడిగితే ఆ హోరా, ఆ టైమ్ ప్రకారం గినినటువంటి గ్రహస్థితి, వాడి మొత్తం ఫ్యూచర్‌ని చెప్పేస్తుంది.

ఏమిటో వీళ్ళు గ్రహస్థితి సవరిస్తామంటారు. నువ్వు ఎలాగూ సవరించలేవు. అసంభవం అది. ఇది చాలా ఈజీ పద్ధతి.

జ్యోతిశ్శాస్త్రంలో ఇవంతా ఫండమెంటల్సేకదా! ఇంకా కాలిక్యులేషన్ పార్ట్ నేను చెప్పటం లేదు. ఒకొక్క లగ్నం అది చేసి కేలిక్యులేట్ చేయటానికి మినిమమ్ 6 టూ 8 అవర్స్ పడుతుంది. కానీ ఇప్పుడు కంప్యూటర్ కేలిక్యులేషన్ వచ్చేసినట్టుంది కదా! అంచేత రెండు నిముషాల్లో చేసేయొచ్చు.

(.........!)

స్థిరరాశి అనటంలో మన ఉద్దేశ్యం ఏమిటంటే, ఎవ్విరిథింగ్ ఈజ్ ఫిక్స్‌డ్.

అంచేత ఈ రాశులు ఉన్నాయే, మేషము, కర్కాటకము, తుల, ధనస్సు, వాళ్ళు మారరు. ఎంత చెప్పినా వినరు.

❋ కానీ ఒక్కసారి వాళ్ల బుర్రకు ఎక్కించగలిగితే అద్భుతం! ఇంక మరి మారరు.

చరరాశి వాళ్ళు ఈజీగా కన్విన్స్ అయిపోతారు. అంత ఈజీగా ఇంకొకరు చెప్పినా కన్విన్స్ అయిపోతాడుగా! పెక్యులిటీ ఉండదు.

అంచేత ఏదైనా ఒక క్రొత్త విషయాన్ని ప్రపంచంలోకి తీసుకురావాలి అంటే ఈ మూడు రాశులలో ఏ గ్రూపు చాలా ఈజీగా క్రొత్త విషయాన్ని పట్టుకోగలరు?

❋ చరరాశి గబుక్కున క్రొత్తవి పట్టుకుంటుంది. కాని దాని రోగం ఏమిటి? వదిలేస్తారు. అదే ప్రమాదం.

**వదిలేశాక ఎవరు అందించుకుంటారు దాన్ని!**

స్థిరరాశి వాళ్ళు. అంతేగా!

అంచేత చరరాశి వాళ్ళు క్రొత్త ఐడియాస్‌కి ఈజీగా లొంగిపోయి వదిలేస్తారు.

స్థిరరాశి వాడు ముందు లొంగడు. ఈ చరరాశి వాళ్ళు చేసింది చూసి మెల్లిగా వాడు మనస్సు మార్చుకుంటాడు. మనస్సు మార్చుకున్నాక చరరాశి వాడు వదిలేస్తాడు.

**అప్పుడు ఏడేం చెప్తాడు స్థిరరాశి వాడు,**

"మిమ్మల్ని చూసి కదయ్యా నేను నేర్చుకున్నాను, నువ్వు వదిలేశావేంటి?"

ఇంక ఈ గందరగోళాలు అక్కర్లేదు. నువ్వు స్థిరరాశి వాడివి, నేను చరరాశి వాడిని. ఇది అంతే అని చెప్పేద్దాం మనం.

సరేనా? రైట్.

❋❋❋

# హోమియోపతి

(12.9.99 మరియు 19.9.99 న ఇచ్చిన ఉపన్యాసములు)

- మన శరీరాన్ని నియామకము చేసేటటువంటి పన్నెండు లవణాలు ఉన్నాయి. 12 సాల్ట్స్. ఈ పన్నెండు సాల్ట్స్‌ని ఉపయోగించుకుని ఏ విధమైనటువంటి రోగాన్ని అయినా నయం చేసేయవచ్చు.

- మెయిన్ ఇవే, 12 సాల్ట్సే.

  వీటిని బయో-కెమిక్ సాల్ట్స్ అని కూడా అంటాం.

- హోమియోపతీలో ఒక సబ్ డివిజన్ అయినటువంటి రోగనివారణా పద్ధతి, బయో కెమిక్ సాల్ట్స్.

  బయో - అంటే జీవము.

  కెమిక్ - అంటే రసాయనము.

  సాల్ట్స్ - అంటే లవణములు.

  జీవ రసాయన లవణములు.

- మన జీవితానికి "తుష్టి, పుష్టి, శాంతి" ఈ పన్నెండు సాల్ట్స్ వల్ల లభిస్తాయి మనకి.

## 12.9.99 న హోమియోపతిపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

నెక్స్ట్ హెడ్డింగ్. ఉమాపతి.

* చాలా చోట్ల అసలు హోమియోపతి ఎలా పనిచేస్తుందో అర్థం కాదు. ఎందుకు పనిచేస్తుందో అసలు అర్థం కాదు. కానీ పనిచేస్తోన్నది అన్న దాంట్లో మాత్రం డౌట్ లేదు.

తాతయ్యగారని చెప్తావుంటాన్నేను. పేరు విని ఉంటారు, కొత్త రామకోటయ్య గారు. ఆయన హోమియోపతి గురించి చెప్పారు. ఆయన మందులు యొక్క శక్తి ఎందుకు అంత బాగా పనిచేస్తోంది? ఆయనేం చేసేవారంటే ఉత్తినే పంచదార నోట్లో వేసేసేవారు.

మొన్న అనంతకృష్ణగారు (మాస్టర్ ఇ.కె.గారి కుమారులు) చెప్తున్నారు, తాతయ్యగారు చనిపోయే ఒక రోజు ముందు 300 మంది డయాబెటిక్ పేషెంట్స్ ఆయన దగ్గరకి వెళ్లార్ట. కూర్చోపెట్టి అందరికీ కూడా నోట్లో పంచదార పోశారు. ఆ 300 మందికి ఆ రోజు నుంచి డయాబెటిస్ పోయింది.

హోమియోపతి!

* హోమియోపతి విధానానికి ఒక ఫార్ములా ఉంది, Like cures like.

సిమిలియా సిమిలిబస్ క్యూరెంచర్ అనేది గ్రీక్ భాషా, లాటిన్ భాషా, హానిమన్ జర్మన్ కనుక జర్మన్ భాషా అయివుంటుంది. కానీ ఇంతకీ సిమిలియా సిమిలిబస క్యూరెంచర్ అంటే అర్థమేమిటంటే, Like cures like. హోమియోపతి విధానంలో ఉన్న అతి ముఖ్యమైన పాయింట్ ఇది.

* మీరు ఏ రోగము తగ్గించదల్చుకున్నారో, ఆ రోగము కలగజేసే పదార్థాన్ని వాడికి ఇవ్వండి.

మళ్ళీ అర్థం చేసుకోండి. ఈ ఫార్ములా మనం మర్చిపోతాం కనుక హోమియోపతీలో చాలా మంది సక్సెస్ కాలేకపోతున్నారు.

**హెడ్డింగ్ ఏమిటి?**

Like cures like.

ఇంగ్లీషులో చెప్తే అర్థం కాలేదేమో, సంస్కృతంలో చెబుదాం,

ఉష్ణం ఉష్ణేన శీతలం

వేడి చేసింది నీకు. నీకు వేడి చేసే పదార్థం ఇస్తే, ఆ వేడి తగ్గిపోతుంది.

* ఈ బేసిస్‌తో డెవలప్ చేసిన హోమియో వైద్యవిధానంలో పొటెన్టైజేషన్ అనే ఒక విశేషమైన ప్రక్రియ ఉంది.

సరే ఈ పొటెన్‌టైజేషన్ టెక్నిక్ గురించి నేను ఇవాళ డిస్కస్ చేయను కాని, మనకి పన్నెండు హీప్స్ ఉన్నాయి అని చెప్పాను కదా, రాశులు. ద్వాదశరాశులు ఉన్నాయి అని చెప్పాను కదా! అలాగే,

* మన శరీరాన్ని నియామకము చేసే 12 లవణాలు ఉన్నాయి. 12 సాల్ట్స్.
-- ఈ పన్నెండు సాల్ట్స్‌ని ఉపయోగించు కుని ఏ విధమైనటువంటి రోగాన్ని అయినా నయం చేసేయవచ్చు.
* మెయిన్ ఇవే, 12 సాల్ట్సే. వీటిని బయో కెమిక్ సాల్ట్స్ అని కూడా అంటాం.
-- హోమియోపతీలో ఒక సబ్ డివిజన్ అయినటువంటి రోగనివారణా పద్ధతి, బయో కెమిక్ సాల్ట్స్.

బయో - అంటే జీవము.
కెమిక్ - అంటే రసాయనము.
సాల్ట్స్ - అంటే లవణములు.

**జీవ రసాయన లవణములు.**

* మన జీవితానికి తుష్టి, పుష్టి, శాంతి. ఈ 12 సాల్ట్స్ వల్ల లభిస్తాయి మనకి.

**శాంతి** - ఏదైనా ఒక వికారము ఎక్కువగా ఉన్నది. దాన్ని శాంతింప చేయటం.

**తుష్టి** - Sufficient amount లో లేదు, ఉండవలసిన పరిమాణంలో లేదు. దాన్ని బేలన్స్ చేయటం.

**పుష్టి** - ఉంది కాని నించోవటం లేదు. దాన్ని నిలబెట్టటం.

* శాంతి కర్మలు, తుష్టి కర్మలు, పుష్టి కర్మలు అని యజ్ఞవిధానంలో మళ్ళా వస్తాయి. దానికి, దీనికి కూడా చాలా లింక్ ఉంటుంది.
-- ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ వస్తాయో అనేది అందుకు. అన్నీ ఇంటర్‌లింకుడే.

**అంచేత,**

నేను హోమియోపతీయే! కుదరదు.
నేను అస్ట్రాలజీయే! కుదరదు.
నేను వాస్తు! కుదరదు.

* వీటన్నిటికీ మించినది మీ శరీరతత్వ నిర్మాణం, అకల్ట్ అనాటమీ.
-- మీ శరీరమే ఆ బ్రహ్మాండము యొక్క రెప్లిక అనేటటువంటి విద్య, ద కాస్మిక్ నాలెడ్జ్, బ్రహ్మవిద్య అంటే ఇది.
✣ ముందు మనం ఈ 4 చదువుకుంటు న్నాం. వీటి యొక్క ఉపాంగాలు ఇంకొక పది చొప్పున వస్తాయి. మొత్తం నలభై అవుతాయి.

**ఇవి వేదాలు యొక్క ప్రతి రూపాలు.**

ఎవరో వ్రాసి చూపించారు కూడా నాకు. అవే ఇవి, వాటిని ఇంకొక పేరులో చెప్తున్నాం, అంతకంటే ఇంకేం లేదు. ఇవి మళ్ళా 10 సబ్ డివిజన్స్‌గా మారతాయి.

అంచేత ఆ 12 సాల్ట్స్ పేర్లు వ్రాసుకుని ఇవాళ్టికి ఆపేద్దాం మనం.

| | | |
|---|---|---|
| 1. | ఫెర్రమ్ ఫాస్. | FERRUM PHOSPHORICUM |
| 2. | మేగ్ ఫాస్. | MAGNESIA PHOSPHORICA |
| 3. | నేట్రమ్ ఫాస్. | NATRUM PHOSPHORICUM |
| 4. | నేట్రమ్ సల్ఫ్. | NATRUM SULPHURICUM |
| 5. | నేట్రమ్ మూర్. | NATRUM MURIATICUM |
| 6. | కాలీ సల్ఫ్. | KALI SULPHURICUM |
| 7. | కాలీ మూర్. | KALI MURIATICUM |
| 8. | కాలీ ఫాస్. | KALI PHOSPHORICUM |
| 9. | కాల్కేరియా ఫాస్. | CALCAREA PHOSPHORICA |
| 10. | కాల్కేరియా ఫ్లోర్. | CALCAREA FLUORICA |
| 11. | కాల్కేరియా సల్ఫ్. | CALCAREA SULPHURICA |
| 12. | సిలీసియా | SILICEA |

3. నేట్రమ్ ఫాస్, 4. నేట్రమ్ సల్ఫ్, 5. నేట్రమ్ మూర్ ఇవి (3, 4, 5) మూడూ ఒక గ్రూప్.

ఫెర్రమ్ ఫాస్ - బ్లడ్
మేగ్ ఫాస్ - పెయిన్
నేట్రమ్ ఫాస్ - ప్రొడ్యూసెస్ వాటర్
నేట్రమ్ సల్ఫ్ - రిమూవ్ వాటర్
నేట్రమ్ మూర్ - బేలన్స్ ఆఫ్ వాటర్

ఇవి ఈ లవణాలు యొక్క ముఖ్య లక్షణాలు.

✤ ఫెర్రమ్ ఫాస్ రక్తం మీద పనిచేస్తుంది.

కురుపు ఉంది, ఏం వెయ్యాలో తెలియదు. ఏం వేస్తాం? ఫెర్రమ్ ఫాస్.

బ్లడ్ మోషన్స్ అవుతున్నాయి. ఫెర్రమ్ ఫాస్.

బీ.పీ. ఫెర్రమ్ ఫాస్.
హై బీ.పీ. ఫెర్రమ్ ఫాస్,
లో బీ.పీ. ఫెర్రమ్ ఫాస్.

నెత్తురు మీద పనిచేయాలి అంటే ఇది ఒక్కటీ గుర్తుంచుకుంటే చాలు. అంత సింపుల్ ఇది. కరెక్ట్‌గా పని చేసేస్తుంది.

✤ సమత్వం యోగఉచ్యతే.

-- ఆ ద్వాదశ లవణాలు ప్రతీదీ శాంతి, తుష్టి, పుష్టి, ఈ మూడూ చేస్తాయి. ఉధృతంగా ఉన్న దాన్ని శాంతింప చేస్తుంది. తుష్టినిస్తుంది. పుష్టినిస్తుంది, దాన్ని కంటిన్యూ చేస్తుంది.

అంచేత అన్నిటికీ అదే మందు.

ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో అనే ప్రిన్స్‌పుల్ ఈ హోమియోపతీ వైద్య విధానంలో మీకు చాలా స్పష్టంగా తెలుస్తుంది.

✤ పెయిన్‌కి మేగ్ ఫాస్. ఎనీ పెయిన్.

-- తలనొప్పి, కేన్సర్ పెయిన్స్, మెన్‌స్ట్రువల్ కోలిక్స్ అన్నిటికీ అదే. దంచి కొట్టటమే.

-- Left sided headache, right sided headache. పేరుతో సంబంధం ఏం లేదు. ఆ నొప్పిని ఏం అంటారో అని కూడా మీకు తెలియాల్సిన పనిలేదు. పెయినా! ఇంక వాడ్ని చెప్పుకుంటూ ఉండనివ్వండి.

✤ కానీ వాడు పెయిన్ అనగానే ఇచ్చారనుకోండి, వాడికి తృప్తి ఉండదు.

ఇది వరకు నా దగ్గరకి చాలా మంది పేషెంట్స్ వచ్చేవాళ్ళు. ఇప్పుడు రావటం లేదు. ఎందుకంటే వినటం లేదు మాష్టారు అని. అసలు కారణం అది, అంతకంటే ఇంకేం లేదు.

వినటానికి ఏముంది? విన్నా అదే ఇస్తాం, వినకపోయినా అదే ఇస్తాం.

"మాకు 20 రోజుల్నుంచి నొప్పి ఉందండి, 20 యేళ్ళ బట్టి నొప్పి ఉందండి, అప్పుడు ఆ డాక్టరు దగ్గరకి వెళ్ళానండి, ఇప్పుడు ఈ డాక్టరు దగ్గరకి వెళ్ళానండి, వాడు చావగొట్టేశాడండి, వీడు చావగొట్టేశాడండి, వాడు ఇలా చేసేశాడండి......"

నువ్వు ఏదైనా చెప్పుకో, నీకు ఉన్నది పెయినేగా! ఏమిస్తావ్? వినటం ఎందుకు?

✤ కాని వినకపోతే వాళ్ళకి తృప్తి ఉండదు. వినాలి జాగ్రత్తగా.

**మందు ఇచ్చేవాడికి మొట్టమొదట ఉండవలసిన లక్షణం ఏమిటంటే,**

గంటలు గంటలు నువ్వు వినగలగాలి.

అది మాత్రం గుర్తుంచుకోండి. వినకుండా మాత్రం ఎప్పుడూ మందు ఇవ్వకండి.

✤ కానీ వాళ్ళు చెప్పిన దాన్ని బట్టి మాత్రం మందు ఇవ్వకండి.

వాడేదో చెప్తాడు, డాక్టరు అదన్నాడు, ఇదన్నాడు అని. నువ్వు కంగారు పడిపోయి ఏం చెప్తావ్, అయితే ఇంకొక డాక్టరు దగ్గరకి వెళ్ళు అంటావ్.

✤ నువ్వేమీ కంగారు పడక్కర్లేదు.

-- శాంతి, తుష్టి, పుష్టి - ఈ మూడూ కూడా అదే మందుతో వస్తుంది.

❖ నేట్రమ్ ఫాస్ - ప్రొడ్యూసెస్ వాటర్.

కడుపు మండిపోతూ ఉంటుంది. దేనివల్ల? అల్సర్ వల్ల. అల్సర్ వల్ల కడుపు మండిపోతూవుంటే లోపల ఉన్నటువంటి యాసిడ్‌ని డైల్యూట్ చేయాలి కదా! అంచేత నేట్రమ్ ఫాస్ వేస్తాం.

సన్నగా ఎండిపోయి ఉంటారు - నేట్రమ్ మూర్.

❖ నేట్రమ్ మూర్ - బేలన్స్ ఆఫ్ వాటర్

కడుపుకి సంబంధించిన రోగం అన్నా డనుకోండి, ఏది ఎక్కువయిందో, ఏది తక్కువయిందో మనకి తెలీదు. స్ప్లీన్ నుంచి రసం వస్తూవుంటుంది, లివర్ నుంచి వస్తూ వుంటాయి, రకరకాలైనటువంటి డైజెస్టెడ్ జ్యూసెస్ వస్తూ వుంటాయి.

**మరి ఏం చేయాలి?**

నేట్రమ్ మూర్ వేస్తే చాలు వాడికి. ఇంక దాన్ని కళ్ళు మూసుకుని వేసేయటమే.

"పిల్లవాడు శుష్కించి పోతున్నాడు, తినటంలేదు, ఏమీ చేయటం లేదు" చాలా మంది పేరెంట్స్ కంప్లయింట్ చేస్తారు.

ఏం వెయ్యాలి? ఆలోచించి చెప్పండి, మీ ఇష్టం. వాడికి నీరు ఎక్కువ వెయ్యాలో, నీరు తక్కువ వెయ్యాలో తెలియదు. తింటో న్నటువంటి ఫుడ్‌లో ఎలక్ట్రోలైజ్ బేలన్స్ లేదు. నేట్రంమూర్.

❖ అంచేత హోమియోపతీ తెలుసున్న వాళ్ళకి తెలుసు, సన్నగా, పీలగా ఉండే వాళ్ళకి నేట్రంమూర్ వెయ్యాలని.

-- ఎందుకు వెయ్యాలో తెలియదు.

అందుకే జలుబుకి నేట్రం మూర్ వేస్తాం. నీటిని బేలన్స్ చేస్తుంది. ఎక్కువైతే తగ్గిస్తుంది, తక్కువైతే ఎక్కువ చేస్తుంది.

❖ నేట్రమ్ సల్ఫ్ - రిమూవ్స్ వాటర్

వాపు, ఒడేమా అంటామే, కాళ్ళు వాపులు ఇలాంటివి. నీరు ఎక్కువ అయితే వాపులు వస్తాయి. వాటికి నేట్రమ్ సల్ఫ్.

టైమయిపోయింది కనుక ఇక్కడకి ఆపుదాం. కాని ఈ ప్రశ్నని మీరు చదువు కోండి. హోమియో వైద్యవిధానం అంత సులభం. మీకు ఆ రూలింగ్ టాపిక్ తెలుస్తే చాలు.

అలాగే అస్ట్రాలజీలోకి వెళ్ళిపోయా మనుకోండి, బ్లడ్ సర్క్యులేషన్‌కి కుజుడు అవుతాడు. కానీ టైమయిపోయింది.

స్వస్తి.

## 19.9.99 న హోమియోపతిపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము

హోమియో వైద్యాన్ని ఇంత సింపుల్ చేసేశానని అనుకోవద్దు. తరవాత తరవాత ఇంకా మీరు చాలా నేర్చుకోవాలి.

- కానీ ప్రస్తుతం ఈ మందులు ధైర్యంగా ఇచ్చేసుకోవచ్చు.
- ఈ పన్నెండు సాల్ట్స్ పెట్టుకుని మీరు హాయిగా వాడేసుకోండి.
  చాలా చాలా రోగాలు తగ్గిపోతాయి.
- పెద్ద పెద్ద రోగాలు వీటితో తగ్గినవి ఇక్కడ కావలసినన్ని అనుభవాలు ఉన్నాయి. మీరు ఈ ప్రిన్సిపుల్ మీద కళ్ళు మూసుకుని వాడేసుకోవచ్చు.

ఇవాళ ఇంకొక 3 చెప్పి వదిలేస్తాను.

కాలీ సల్ఫ్, కాలీ మూర్, కాలీ ఫాస్.

కాలీ ఫాస్ - ఇది నెర్వస్, బ్రెయిను.

నిద్ర పట్టలేదు అని ఇక్కడ ఎవరో అడిగితే కాలీ ఫాసే ఇచ్చాం. అంచేత స్లీపింగ్ పిల్స్‌లాగా వాడతారేమో! అలా పని చెయ్యవు హోమియోపతివి. మానసికమైన ఆందోళన వల్ల నిద్ర ఉండకపోతే పనిచేస్తుంది తప్ప.

- హోమియోపతిలో ఈ టిస్యూ సాల్ట్స్‌లో ఉన్నటువంటి లాభం ఏమిటంటే,

శ్రీ నెగెటివ్ రిజల్ట్స్ రావు. వస్తే పాజిటివ్ వస్తుంది, లేకపోతే కడుపులో ఓ మూల అలాగ పడుంటుంది.

కాలీ ఫాస్ ఫర్ బ్రెయిన్. బ్రెయిన్‌ఫేగ్.

పరీక్షకు చదివి చదివి అలసి పోతారు. అంచేత సాధారణంగా పరీక్ష రోజుల్లో స్టూడెంట్స్‌ని ఇది నేను వేసుకోమంటాను. నిజంగా వాళ్ళు చదువుతూ ఉంటే. నిజంగా చదవరు.

నేను చదివేవాడిని పరీక్షల్లో. మీకు అది ఇప్పుడు చెప్తే తప్పు లేదు. ఎంచేతంటే, నన్ను పట్టుకునే వాళ్ళెవరూ లేరు. టెక్స్ట్ బుక్ మధ్యన నవల పెట్టుకునే వాడిని. అలా చదివిన వాళ్ళకి కాలీ ఫాస్ అక్కర్లేదు.

కాలీ మూర్ - యాంటీ బయాటిక్.

యాంటీ బయాటిక్ అంటే మనకు తెలుసుకదా, అంచేత ఆ మాటలు వాడుతున్నాను. యాంటీ బయాటిక్ అంటే ఎప్పుడు, ఎప్పుడు మీకు ఇన్‌ఫెక్షన్స్ ఉన్నాయని అనిపించినా అప్పుడు, అప్పుడు మీరు కాలీ మూర్ వేసెయ్యొచ్చు. ఎనీ ఇన్‌ఫెక్షన్, ఈ చివరి నుంచి ఆ చివరి వరకూ. చాలా ఎగ్జాంపుల్స్ ఉన్నాయి.

కాళ్ళు తీసేస్తామని చెప్పారు, చాలా సార్లు గ్యాంగ్రీన్ ... కాలీ మూర్ గంట గంట కీ వేస్తే ఐదారు రోజుల్లో సెట్ అయిపోతుంది.

- గంట గంటకీ వేసుకోవాలి. వేసుకోడు.

"రాత్రి నిద్రపోయినప్పుడు ఎలా?" అంటాడు. "మానేయ్!" అంటాను.

నిద్రపోయినప్పుడు ఎలా అంటే నేనం చేసేది? గంట గంటకీ లేచి వేసుకోవాలి, లేకపోతే ఎవరైనా వెయ్యాలి. వేస్తే, గ్యాంగ్రీన్ లాంటివి కూడా క్యూర్ అయిపోతాయి. ఒట్టి కాలీ మూర్‌తోనే.

- అంచేత ఇక్కడ ఈ టిష్యూ సాల్ట్సులో ఉన్న గొప్పతనం ఏమిటంటే,

మీ డాక్టర్ల బిల్లులు 90% తగ్గిస్తాయి.

- ప్లస్ వాటితో ఏ విధమైనటువంటి హానీ ఉండదు.

ఎంచేతంటే,

అవంతా లవణాలే. ఉప్పే.

ఉప్పు ఎక్కువైతే ఏం అవుతుంది, తక్కువైతే ఏం అవుతుంది?

అలాగే ఇవి కూడా అన్నీ లవణాలే. అందుకే వీటిని టిష్యూ సాల్ట్స్ అంటాం మనం. హాని ఏమీ చెయ్యవు.

అలా అని చెప్పి ఒక సంవత్సరం పాటు నేను వాడేస్తాను రోజుకు పది పది టాబ్లెట్లు చొప్పున అంటే ఎలాగూ హాని వస్తుంది. సంవత్సరం వాడంకదా, బాధ ఉన్నప్పుడే వాడతాం కనుక నో ప్రాబ్లమ్.

కాలీ సల్ఫ్ - స్కిన్ డిసీజెస్, specially green secretions.

కలర్‌ని చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఆ డిశ్చార్జ్ ఉంటుందే, ఎస్, గ్రీన్ షేడ్‌లో ఒకొక్కసారి. స్కిన్ గ్రీనిష్ కలర్‌లో ఉన్నప్పుడు ఇది బాగా పని చేస్తుంది.

గ్రీనిష్ కలర్ లేదనుకోండి, అప్పుడు కాల్కేరియా సల్ఫ్. కాని దాని గురించి వద్దు. ప్రస్తుతానికి ఈ మూడూ గుర్తుంచుకోండి.

- అలాగే చాలా సార్లు రొంప చేసినప్పుడు గ్రీనిష డిశ్చార్జ్ అయితే కాలీ సల్ఫ్ అద్భుతంగా పనిచేస్తుంది.

-- ఆ గ్రీన్ కలర్ ఇంపార్టెంట్ ఇక్కడ.

- ప్లస్, స్కిన్ డిసీజ్ ఉండి, యాంటీ బయాటిక్‌గా కూడా వాడాలి అనుకున్నా మనుకో, కాలీ మూర్.

ఇంక కాంబినేషన్సు మీ ఇష్టం.

- బ్లడ్ ఇన్‌ప్యూరిటీ ఉండొచ్చు కదా స్కిన్ డిసీజెస్‌లో - ఫెర్రమ్‌ఫాసు, కాలీ సల్ఫ్ కలిపి వాడండి.

- నాకు కడుపు మంటగా ఉంది అన్నా డనుకో, నేట్రమ్ ఫాస్.

**మా ఫ్రెండ్ ఒకతను అడిగాడు,**

"ఇంతలాగా ఎందుకు రామకృష్ణా! మొత్తం పన్నెండూ ఒకేసారి వేసేసుకుంటాను" అన్నాడు.

వేసుకోవచ్చు, అనవసరం.

- వేసుకున్నా ఏం అవదు మీకు. గ్యారంటీ అది. మీరు వాడి చూడండి కావాలంటే. ఏమీ అవదు.

కానీ అద్భుతంగా పని చేస్తాయి. మీరు వాడి చూడండి. అదేగా నేను చెప్తొన్నది, మీరు వాడి, అవి పని చెయ్యనప్పుడు కదా అడగాలి నన్ను.

ళ్ళ పొటెన్సీ 6X. అదొకటి గుర్తుంచుకోండి ఎప్పుడూ కూడా. సిక్స్ ఎక్స్ దాటి ప్రస్తుతం మీరు వాడుకోకండి.

చాలా ఉంది దీని వెనకాతల. కానీ మీరు మొదలెట్టేసుకోవచ్చు. ఇందులో ఏమీ ప్రమాదం లేదు. రెండు మూడు రోజుల వరకూ మీరు హాయిగా వాడేసుకోవచ్చు.

- డోసేజ్ ఎలాగ అంటే ప్రతి మూడు గంటలకి 2, 2 మాత్రలు జనరల్‌గా.

ఇది మీరు జనరల్‌గా గుర్తుంచుకుని కడుపు నెప్పికి మేగ్ ఫాస్ వేసి చూడండి ఎంత మందికి తగ్గుతుందో!

చాలా మందికి తగ్గుతున్నాయి.

**వస్తూ వాళ్ళలో నేను చూసిన అనుభవం ఏమిటంటే,**

ఇది వాడినా తగ్గకపోతే ఎల్లోపతీ దగ్గరకు వెళతారు. అక్కడా తగ్గదు. అక్కడా చాలా టైమ్ తీసుకుంటుంది.

అంచేత ఇక్కడ క్లిక్ కాకపోతే, అదర్ సిస్టమ్స్ ఉన్నాయికదా! మన హోమియోపతీ ఉంది, అదర్ థెరపీస్ ఉన్నాయి.

- ఇది హోమియోపతి కాదు.

**ఇప్పుడు నేను చెప్తోన్నది,**

హోమియోపతిక్ యూసేజ్ ఆఫ్
బయో కెమిక్ సాల్ట్స్,

- యాక్చువల్‌గా దీన్ని చాలా మంది హోమియోపతి అని ఒప్పుకోరు కూడా!

పేరుతో మనకేం సంబంధం!

**మనకి కావలసింది ఏమిటి?**

మందులు కావాలి, బాధలు తగ్గాలి!
చవకలో తగ్గాలి.

తగ్గుతాయి!

అంచేత నెక్స్‌ట్ క్లాస్‌లో మిగతావి కూడా ఎలా యూజ్ చేసుకోవాలో చెప్తాను. ఇంక అప్పుడు మీరందరూ ఈ 12 సాల్ట్స్ మీ దగ్గర పెట్టేసుకుని ధైర్యంగా వాడేయండి.

నేను ఉన్నానుకదా, ఏదైనా అనుమానం ఉంటే నన్ను అడగండి. హాయిగా అందరూ వాడేసుకోవచ్చు.

**ఎంత అద్భుతమైనవి ఇందులో ఉన్నాయంటే,**

సైకలాజికల్ యాస్పెక్ట్స్ మారుస్తుంది.

చిన్నపిల్లల అల్లరి అదీ కూడా మార్చుకోవచ్చు. కానీ ఒక రోజు, రెండు రోజులు వాడితే మారదుగా! 5, 6 నెలలు వాళ్ళకి వేసేస్తే, అల్లరి చేస్తోన్నటువంటి పిల్లల యొక్క జనరల్ టెండెన్సీస్ తగ్గించవచ్చు.

అక్కడ జ్యోతిశ్శాస్త్రం కూడా మీకు ఉపయోగపడుతుంది. వాడి సిటుయేషన్‌ని బట్టి. ముఖ్యంగా కాలీ ఫాస్ అండ్ నేట్రం మూర్.

తిరుపతిలో ఒక కేస్ ఏమిటంటే, అక్కడ పద్మావతి యూనివర్సిటీ బస్ డ్రైవర్ ఎవడినో ఈవిడగారు బియ్యేస్సీ చదువుతూ ప్రేమించేసింది. "మాష్టారూ! ఏం చేయాలి?" అని వాళ్ళ తల్లితండ్రులు నా దగ్గరికి వచ్చారు.

బేలన్స్ చెయ్యాలి కదా బ్రెయిన్‌ని. ఏం వేసుంటాను మందు? నేట్రం మూర్ వేసాను 50 ఎమ్ పొటెన్సీలో.

ఆ కేసు వేరు. మీరు ఇప్పుడిప్పుడే అలాంటి పిచ్చి పన్లు చేయకండి. దానికి బాగా అనుభవం కావాలి.

ఆ పిచ్చి వదిలిపోయింది. ఇప్పటికీ "ఏం వేశారు?" అని అడుగుతారు.

ఉప్పు వేశానని చెప్తాను నేను.
నేట్రంమూర్ అంటే ఉప్పే.

- అంచేత అంత అద్భుతంగా మార్చవచ్చు. అంటే వాళ్ళ పిచ్చి వాళ్ళకి అర్థమౌతుందంతే.

మీరు లెక్చర్లు కొడితే అర్థం కాదు.

- కాని మరి నిజంగా ప్రేమ ఉన్నవాళ్ళకి వేస్తే పోతుందా? పోదు.

మీరు అలాంటి పిచ్చి పన్లు ఏం చేయలేరు. అది ఎందుకు తగ్గిందంటే, అది పిచ్చి కనుక. తెలుస్తూనే ఉందిగా నక్కకీ, నాకలోకానికీ ఉన్నటువంటి తేడా.

అది బుర్రకి చెప్తే అర్థంకాదు అప్పుడు. అప్పుడు ఇలాంటివి పనిచేస్తాయి.

- కాని వాళ్ళకి నిజంగా ప్రేమలు ఉన్నాయనుకోండి, ఇంక ఇవేం పనిచేయవు. భగవంతుడు కూడా ఏం చేయలేడు.

అప్పుడు మంగళ తూర్పు దిక్కుగా తిరగాల్సిందే.

- దగ్గుకి మెగ్ ఫాస్.

**ఎంచేత మేగ్ ఫాస్ అని చెప్తున్నానంటే,**

It is a nerves cum muscles activator. మెగ్నీషియం అటు నెర్వస్ మీదా పని చేస్తుంది, ఇటు మజిల్స్ మీదా పని చేస్తుంది. Cough is both.

ఇటు నెర్వస్ సెంటర్, ఇటు మజిల్సు యాక్టివేట్ అవుతాయి.

- అంచేత మంచి డాక్టరు అవ్వాలి అంటే, కొంచెం అనాటమీ కూడా తెలియాలి.

మరి అనాటమీ కూడా మొదలెడతాం మనం. ముందు అకల్ట్ అనాటమీ అయ్యాక ఫిజికల్ అనాటమీ డాక్టర్ వెంకటేశ్వరరావు గారికి అప్పజెప్పవచ్చు. మీరు నెక్స్ట్ క్లాస్‌లో దానికి కూడా ప్రిపేర్ అయిరండి.

అంచేత ఇప్పుడు క్లాస్ వర్కు అయిపోయింది కనుక మనం మౌనంలోకి వెళ్ళిపోదాం ఇక్కడ.

ఓం ................

(కొంతసేపు మౌనం తరవాత)

ఓం శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్ సింహాసనేశ్వరీ
చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా
శ్రీశివా శివశక్త్యైక్యరూపిణీ లలితాంబికా ఓం

అంచేత మనం ఎన్నుకున్నటువంటి సబ్జెక్ట్స్‌లో ఉన్నటువంటి ఉపయోగం చెప్తున్నాను కదా,

ప్రతీది మీకు లైఫ్‌లో తక్షణమే
పనిచేస్తుంది.

- మీ ఇంట్లో వాస్తుని సెట్ చేసుకోవచ్చు.
- మీ ఒంట్లో ఉన్నటువంటి రోగాలను నయం చేసుకోవచ్చు.
- అకల్ట్ అనాటమీ ద్వారా మీ శరీరం యొక్క తత్వాలను మార్చుకోవచ్చు.
- జ్యోతిషం ద్వారా ఏ విధమైనటువంటి మార్పులు సమాజంలోనూ, ప్రకృతిలోనూ రాబోతున్నాయో, దానికి మీరు ముందే ప్రిపేరయిపోవచ్చు.

ఇప్పుడు 2000 కి ముందే మీరు ప్రొఫెసర్స్ అయిపోయారు కదా! చాలా మందికి ఇంకా తెలీదు. వాళ్ళకి తెలియక ముందే మీరు ప్రొఫెసర్స్ ఎందుకు అయిపోయారు? కుంభయుగంలోకి వెళ్తున్నామని తెలిసున్నటువంటి వ్యక్తులు మీరు. వాళ్ళకి ఇంకా తెలియలేదు.

**వాళ్ళు ఇంకా ఎందులో ఉన్నారు?**

కంప్యూటర్ టెక్నాలజీలో ఉన్నారు.

- కంప్యూటర్ టెక్నాలజీ రాబోయే 3 నెలల్లో ఫెయిలవుతుంది.
  అంటే ఉపయోగం ఉండదు.

ఇప్పుడు టైప్‌రైటర్ అందరి ఇళ్ళల్లో ఉన్నట్టే, అందరి ఇళ్ళల్లో కంప్యూటర్ ఉంటుంది. ఉన్నా ఏం చేస్తావ్? ఉపయోగించుకోం దాన్ని. అంచేత ఈ కంప్యూటర్లు, కంప్యూటరు ఎడ్యుకేషను ఫెయిలవుతుంది.

పిలానీలో కంప్యూటర్స్‌కి ఈసారి ఎవడూ ఛాయిస్ చేయలేదట. పిలానీకి వెళ్ళే వాళ్ళు అందరూ తెలివితేటలు ఉన్నటువంటి వాళ్ళేగా. అప్పుడే పేరెంట్సు జాగ్రత్త పడిపోతున్నారు.

- వాళ్ళు పూర్తిగా డైపర్ట్ అయిపోక ముందే మీరు డైవర్ట్ అయిపోండి.

అదీ నేను కోరుకునేది.

పైగా ఇవి మనవేగా! రైట్!

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా సుఖినో భవంతు

కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభ రహితో బ్రాహ్మణాస్సన్తు నిర్భయాః


సర్వే భవన్తు సుఖినః సర్వే సన్తు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యన్తు మాకశ్చిత్ దుఃఖ మాప్నుయాత్

అపుత్రాః పుత్రిణస్సన్తు పుత్రిణస్సన్తు పౌత్రిణః
నిర్ధనా సధనా సన్తు జీవంతు శరదాం శతం

ఓం శాంతిః శాంతిః శాంతిః

అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ
స్వార్థం మా పరమార్థం గమయ
అవ్యవస్థాం మా సువ్యవస్థాం గమయ

ఓం శాంతిః శాంతిః శాంతిః శాంతిః శాంతిః



## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | అకల్ట్ అనాటమీ, వాస్తు, ఆస్ట్రాలజీ, హోమియోపతి | 40.00 |
| 2. | రహస్య జ్యోతిర్విద్య | 40.00 |
| 3. | భూమిపై సశరీరంగా ఉన్న కల్కి అవతారం | 40.00 |
| 4. | సూర్యకిరణ విజ్ఞానము | 60.00 |
| 5. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 85.00 |
| 6. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ | 160.00 |
| 7. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 180.00 |
| 8. | సావిత్రీ ఉపన్యాసాలు | 240.00 |
| 9. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 400.00 |
| 10. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 11. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 భాగాలు | 725.00 |
| 12. | ఆణిముత్యాలు - 1 (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 150.00 |
| 13. | ధ్యానానికి మొదటి మెట్లు - యమ, నియమాలు | 20.00 |
| 14. | శ్వాస ధ్యానము | 20.00 |
| 15. | వేదమయ జీవనం | 50.00 |
| 16. | భారతీయ జీవితవిధానం | 30.00 |
| 17. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 20.00 |
| 18. | ఈనాటి బానిస చదువులకి ప్రత్యామ్నాయం | 18.00 |
| 19. | ఋషుల వారసత్వాన్ని పొందండి | 24.00 |
| 20. | 2011 లోగా జరుగనున్న మూడు విప్లవాలు | 24.00 |
| 21. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 20.00 |
| 22. | భారతీయ సంస్కృతి అందించే మూడు వరాలు | 15.00 |
| 23. | నిత్యజీవితంలో గాయత్రీ మంత్రము (గాయత్రీ స్మృతి) | 20.00 |
| 24. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |

(వి.పి.పి. ద్వారా రూ. 25.00 అదనం)

**ప్రతులకు :**

పి. సీతారాముడు, 7-7-45/5, నరసయ్య అగ్రహారం, భీమవరం - 534 203.

ఫోన్ నెం.: 08816 - 234615, 99853 33039